రాష్ట్ర - రత్నాలు

[నాటికం]

రచన:

పోకల నరసింహారావు

ప్రచురణ:

ప్రసన్నా ప్రచురణలు

పాలకొల్లు. (W. G.)

ప్రచురణ సం. 1

వెల : రూపాయిన్నర

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, M. P. గారి

అ భి ప్రా య ము

•

నా మిత్రులు శ్రీ పోకల నరసింహారావు చిన్ననాటి నుండీ రాజకీయ రంగంలో ఏదో ఒక ప్రముఖమైన పాత్ర వహిస్తూనే వచ్చారు. దేశస్వాతంత్ర్య సముపార్జనా యజ్ఞంలో తనూ ఉత్సాహాన్నీ ఉద్వేగాన్నీ పొందారు. తనలాంటి యెందరో యువకుల్ని ఉద్యమాలలోకి లాగారు. త్యాగాలు చేశారు, చేయించారు. చాలా అభ్యుదయ భావాలు కలవారు. పేదవాళ్ల స్థితిగతుల్ని చూచి సహించలేని స్వభావం. నిరంకుశత్వానికి యెదురుతిరిగి నిలచే మానసికతత్వం. తన భావాలను వెల్లడించడానికి జంకరు. యిది యితని ప్రత్యేకత. యెంతటి కష్టాలనయినా సహిస్తాడేగాని దాస్యానికి తల వొగ్గరు. కలుపుగోలుతనం కూడా మెండు. పదిమంది యువకులను కూడగట్టుకోగలరు. తను నమ్మిన సిద్ధాంతానికి వాళ్లను తన సహజ ప్రేమతో ఆకర్శిస్తారు. జాతీయత జీర్ణించిపోయిన వ్యక్తి. వాగ్ధోరణి వున్నది. దీనితోపాటు సాహిత్య జ్ఞానం సంపాదించుకొన్నారు. కళా రంగంలో కాలుపెట్టారు. గత ఎన్నికలకు ముందు ''పసిడిపంట'' అనే పేరుతో చిన్న నాటిక వ్రాశారు. వ్రాయడమే కాదు – దానిని ప్రదర్శించడంలో తనే ప్రధాన

వ్రాసి ప్రచురించారు. సందర్భాని ప్రదర్శనా లిచ్చి ప్రేక్షకుల హృదయాలను కదిలించారు. నేనూ చూచాను. చాలా ఆనందించాను. ప్రజల సమస్యలను చక్కగా సాక్షిగా చిత్రించే శక్తి సామర్థ్యాలు కలవాడని పేరు తెచ్చుకున్నాడు. యిప్పుడు మరల "నాస్తి-దస్త్రాలు" అనే నాటకం వ్రాశాడు. నేను చదివాను. చక్కగా వుంది. శైలి బహు సులభంగానూ జన సామాన్యానికి అందుబాటులోనూ వుంది. గ్రామీణ ప్రజల పక్షానికీ, వారి అభివృద్ధికీ యీ నాటకం గొప్ప ప్రచార సాధనం కాగలదని నా నమ్మకం. పంచవర్ష ప్రణాళిక ప్రచారానికి ముఖ్యంగా యీ రచన తోడ్పడుతుందని చెప్పగలను. మిత్రులు నరసింహారావు మున్ముందు మరింత మంచి రచనలు సాగించగలరని ఆశిస్తున్నాను. ఆంధ్ర మహాజనులు యీ దేశ భక్తుని రచనలను యితని సేవలను ఇతోధికంగా విని యోగించుకొనగలరని ఆశిస్తున్నాను.

అల్లూరి సత్యనారాయణరాజు,

1—1—56.

మీతో ఒకమాట....

మన దేశానికి స్వాతంత్ర్యం, కోట్లాది ప్రజల్లో కొద్దిమంది నిస్వార్థుల త్యాగంవల్లనే వచ్చింది. ఈ స్వాతంత్ర్యాన్ని వయోజన ఓటుతో దేశంలోని ప్రతివారికి వెదజల్లినామని సంతృప్తితో సరిపెట్టు కుంటున్నారు. మన రాజకీయ స్వాతంత్ర్యం ప్రతి వ్యక్తికీ వ్యక్తి స్వాతంత్ర్యంగా పరిణతి చెందడాని - అవసరమైన సామాజిక సంస్కారంతో - సమాజ పురోభివృద్ధి జరగడానికి క్రమమైన ఆలోచన జరగడంలేదు.

దేశంలో సోషలిస్టు సమాజ వ్యవస్థ నిర్మాణ లక్ష్యంతో చట్టబద్ధంగా జరుగుతున్న కృషిని గుర్తించ నిరాకరిస్తూ - కేవలం శ్రామికవర్గ నాయకత్వాన సాయుధ విప్లవం జరిగితే తప్ప సోషలిస్టు సమాజ వ్యవస్థ నిర్మాణం సాధ్యంకాదని మూర్ఖంగా భ్రమించే అతి అతివాదులు - ముందూ వెనుకా విమర్శనే పరమావధిగా ఎంచి, అతి అతివాద పదజాలం చాటున రంధ్రాన్వేషణ సాగిస్తూ ఆత్మవంచన చేసుకుంటున్నారు.

పేదరికం, ప్రతిష్టాలోభం, స్వార్థంతో వెనుక బాటు ప్రయాణం చేసి జరుగుతోంది. ఈ వెనుక బాటులో నా దేశం కొట్టుకున్నది! తన "చేత" సమాజానికి, దేశానికి, చివరకు తన ఆత్మకే బాధైనా కష్టమైనా! ఆలోచించ లేని అజ్ఞానస్థితి మానవుడు పతనం చెందు తున్నాడు.

ఈ అధమస్థితిని, మానవునికి గుర్తుచేసి, తనలో నిద్రాణమైన, మేధను మేలుకొలిపి, అందరి సమిష్టి కృషితో, గ్రామ సౌభాగ్యాన్ని, దేశ సౌభాగ్యాన్ని, మనమే నిర్మించుకోగలమని, ఆ నిర్మించుకున్న సంపదను, మనమే అనుభవించ గలమని, మనం మహాశక్తి సంపన్నులమని జ్ఞప్తి చేసుకోటానికి, ఈ దృశ్య కావ్యం తోడ్పడుతుందని నా ఆశ.

రచయిత

కృతజ్ఞత

ఈ నాటకమును పుస్తకరూపంలో తెచ్చుటకు, ఆర్థిక సహాయం చేసిన "నర్సాపురం తాలూకా కాంగ్రెసు సంఘం" వారికి

ఈ నాటకమునకు, నాతో సహకరించి పాటలు వ్రాసియిచ్చిన నా మిత్రుడు సహచరుడు శ్రీ [illegible] గోపాలకృష్ణగార్కి

హృదయపూర్వకంగా........

గమనిక

ఈ నాటకమును ప్రదర్శింపదలచినవారు నా వ్రాతమూలకమైన అనుమతి లేనిదే ప్రదర్శింపరాదు.

నా అనుమతి లేకుండా ప్రదర్శించినవారు నాచే జరుపబడు చర్యలకు బాధ్యులగుదురు.

★ నాటకము ప్రదర్శింపగోరువారు, అనుమతికి రచయితపేర పాలకొల్లు వ్రాయండి—

రచయిత

కేశవమూర్తి : 60 ఏళ్ళు స్వార్థపరుడు.
రాజారామారావు : 22 '' కేశవమూర్తి కొడుకు, అవివాహయువకుడు.
శ్రీపతి : 25 '' '' అల్లుడు, అతి అతివాది.
శేషయ్య : 35 '' '' శాఖుడు, ఆస్తికుడు.
వంతులు : 45 '' పురోహితుడు.
మాష్టారు : 35 '' నిస్వార్థ ప్రజాసేవకుడు.
రాణి : 19 '' మాష్టారు చెల్లెలు, అవివాహయువతి.

ఇంకా కొలకంఠాలు వినిపిస్తుంటాయి.

కాలం : వర్తమానం.

ప్రదేశం : తెలుగు నాడులోని గ్రామం.

1 వ. రంగము

(మాష్టారిల్లు. గోడకు దేశభక్తుల ఫొటోలుంటాయి. రెండు కుర్చీలుంటాయి. డ్రాయరు, డ్రాయరుపై పుస్తకాలు, కాగితాలు చిందరవందరగా పడుంటాయి. మూలకి షెల్ఫ్ వుంటుంది.) (తెరలేచింది)

రాధ: (చేతిలో దువ్వెనతో తల దువ్వుకుంటూ ప్రవేశిస్తుంది. తలదువ్వుకుంటూనే, కూనిరాగం తీస్తుంది)

మాష్టారు: (లోపలినుంచి వస్తాడు. చాలా హడావిడిగా వున్నాడు) రాధా!

రాధ: (విసుగ్గా చూసింది.)

మాష్టారు: ప్లాను కాగితాలేవి?

రాధ: ఏం ప్లాను?

మాష్టారు: అదే - ఆ ప్లాను. నిన్న తయారుచేయించాను.

రాధ: అంటే?

మాష్టారు: అబ్బ! ప్రసూతి శిశుపోషణాలయం ప్లాను.

రాధ: ఎక్కడ పెట్టావు?

మాష్టారు: అదే నిన్ను అడుగుతూంట.

రాధ: జ్ఞాపకం తెచ్చుకుంటే దొరుకుతుంది.

మాష్టారు: ఇలా సింగారించుకుంటూ కూర్చోకపోతే కాస్త వెతక రాదూ?

రాధ: బాగానే వుంది. ఎక్కడ పెట్టావో మర్చిపోయి నా మీద విరుచుకు పడతావేం? (తానుకూడా వెతుకుతోంది)

(మాష్టారు, రాధ, డ్రాయరు సొరుగులు, డ్రాయరుమీద పుస్తకాలు అంతా వెతికారు. గదంతా చిందర వందరైంది)

మాష్టు: కనపడ్డదేం !

రాధ: [illegible] !

మాష్టు: ఊఁ. (వెతుకుతున్నాడు.)

రాధ: అంత [illegible] అయితే ఎలా! ([illegible])

మాష్టు: అంత జాగ్రత్త లేకుండా సంచరిస్తావేం? నీ గదిలో వుందేమో చూడు!

రాధ: [illegible] నా గదిలో ఎందుకుంటుంది?

మాష్టు: నీకిచ్చానేమో?

రాధ: నాకివ్వలేదని చెప్పానుగా? (రిబ్బను విప్పుకుంటోంది.)

మాష్టు: అలా అడుగుతావేం? (రిబ్బను లాగుతాడు.) ఆ రిబ్బను గొడవ తర్వాత చూద్దువుగాని కొంచెం వెతుకు!

రాధ: (మాట్లాడకుండా రిబ్బను అల్లుకుంటోంది. కుర్చీలో కూర్చుంది.)

మాష్టు: లే రాధా! (జబ్బపట్టుకు లేవదీస్తున్నాడు.) కాస్త వెతకమంటూంటే.

రాధ: నువ్వెప్పుడూ ఇంతే. నీ వస్తువు లెక్కడో పెట్టుకు మర్చిపోతుంటావు. నన్ను వేధిస్తుంటావు. (గొణుగుతూ, లోపలకెడుతుంది.)

మాష్టు: (మళ్లీ డ్రాయరు వెతుకుతున్నాడు.)

రాధ: (ఓ అరటావు కాగితంతో లోపలనుంచి వచ్చింది.)

మాష్టు: చూశావా? నీ గదిలోవుందేమో చూడమన్నాను.

చూసావా? ఏది ఇల్లాయియ్యి! (లాగికొని చూస్తాడు).

రాధ: ప్లాను కాగితం కాదు.

మాష్టరు: పాటలు రాసేవా? అయితే ప్లాను పోయినట్టేనా? ఇప్పుడేం చేయాలి?

రాధ: మళ్ళీ గీయించవచ్చునే అన్నయ్యా!

మాష్టరు: అదికాదు రాధా! మనవూరి దేవస్థానానికి ప్లాను గీయించటానికి మంత్రిగారు వస్తున్నారు రేపొద్దున్న. అప్పుడు ఆ స్థలాన్ని చూపించి నేను స్వయంగా ప్లాను చూపిస్తానన్నాను. ఇప్పుడేం చెయ్యాలి?

రాధ: అంత ఆత్రుత పడతావేమిటన్నయ్యా? ప్లానుగీయించి తర్వాత చూపించొచ్చు. అయినా ఇప్పుడు చేసేవాడు అప్పుడు చేయడా!

మాష్టరు: బాగా చెప్పింది. వెనకటికి ఒకాయనకి పరాత్పరుడు ప్రత్యక్షమై 'వత్సా! నీ భక్తికి మెచ్చాను. ఏంవరాలు కావాలో కోరుకో!' అన్నాడట. అప్పుడు భక్తుడు ఏం చేశాడు?

రాధ: వరం కోరుకొంటాడు.

మాష్టరు: అలాచేస్తే అసలు కథేముంది? 'ఓ దేవదేవా! నాకేయే వరాలు కావాలో ప్లానుగీసుకుని సిద్ధంగా లేను. ప్లానుగీసుకొన్నాక నువ్వు కనిపించినాసరే—నన్నురమ్మంటే వస్తాను' అన్నాడట.

రాధ: (నవ్వుతుంది)

మాష్టా: మంత్రిగారు రోడ్డు ప్రారంభించడానికి మా స్కూలుకు వస్తున్నారట్టే. మా స్కూల్లో మేం ప్రసూతి కేంద్రానికి ఒకటి కట్టుకోవాలండి. అయితే మా దగ్గర డబ్బు లేదండి. పంచవర్ష ప్రణాళిక క్రింద సంస్థానమ్ము మీరు గ్రాంటు చేయాలండి.

రాధ: అన్నయ్యా! నిన్న ప్లానుకాగితం స్కూలుకి వెళుతూ పెట్టుకెళ్లావుగా!

మాష్టా: (పోయిన పెన్నిధి దొరికినవానిలా ఆనందపడ్డాడు.) ఆఁ-నాకావా - ఇప్పటికి జ్ఞాపకంవచ్చింది. ఆఁ... దాన్ని పట్టుకొస్తాను (బయటికి కదలి వెళుతూ ఆగాడు. జేబులు తడుముకున్నాడు.) ఆఁ తాళాలేవి రాధా?

రాధ: ఎక్కడ పెట్టావు?

మాష్టా: (గూడుమీదున్న తాళంగుత్తి తీసుకున్నాడు.) రోడ్డుఎక్కౌంట్సు పూర్తిచేసేయ్. నేత్వరగావస్తాను.

రాధ: ఆకూడికలు నాకు తెమలటంలేదు అన్నయ్యా! ఎన్ని సార్లు కూడినా తప్పులొస్తుంటేనే.

మాష్టా: ఆఁ మోహన్ చేత కూడించు! (సమాధానానికి ఎదురు చూడకుండా బయట కెళుతూంటాడు.)

మోహ: (బయటినుంచి వచ్చాడు.)

రాధ: మోహన్‌తో చెప్పివెళ్లు అన్నయ్యా!

మోహ: ఏమిటండీ మాష్టారూ?

మాష్టా: ఆరోడ్డు ఎక్కౌంట్సు పూర్తిచేయ్!

మోహ: సరే - అలాగే చేస్తానండి.

మాష్టు: (పొట్లం కడుతుంటాడు)

మోహ: మా తాతగారు మూడు గంటలకే వస్తారు. మీరు త్వరగా కానీండి మాష్టారూ!

మాష్టు: గ్లాసు కాగితం పట్టుకు ఇప్పుడే వస్తాను. (వెళ్తాడు)

మోహ: (డ్రాయరుమీద కాగితాలు తీసుకుని కాపీకలు కాడుతున్నాడు) రాధా! కొంచెం మంచినీళ్లు పట్రా!

రాధ : (లోపలికెళ్లింది.)

మోహ: (దగ్గరగా బయటకు కనిపించేలా కూర్చుంటాడు)

రాధ : (మంచినీళ్లు పట్టుకొస్తుంది.) పాపం— నాలుగు పేజీలు రాసేటప్పటికే అలిసిపోయావే!

మోహ: (గ్లాసుతీస్కుని రెండుగుక్కలు త్రాగి) సుకుమారివి నువ్వు అలసిపోతావు గాని...

రాధ : నేను సుకుమారినని నీతో చెప్పానా?

మోహ: ఏం సుకుమారంగా, లేతగులాబిపువ్వులా నువ్వు కనిపిస్తూంటే...

రాధ : మరిపోయి మంచినీళ్లు కావలిసొచ్చాయా? (కిలకిలా నవ్వింది)

మోహ: పాపం.

రాధ : ఏం?

మోహ: (ఎడంచేతిలో కాగితాలున్నాయి. కుడిచేతిలో పెన్సిలుంది. లేచాడు) ఈసౌందర్యాన్ని ఇలా పాడుచేశావేం!

రాధ : (ఆశ్చర్యంగా) ఏమిటి?

మోహ: (పెన్సిలుతో పాపిడి సరిదిద్దబోయాడు.)

రాధ : (డ్రాయరుమీదున్న అద్దంతీసి ముఖం చూసుకుంది. మోహన్‌వంక చూసి చిరునవ్వు నవ్వింది.)

మోహ: నీవలా నవ్వుతుంటే ఎన్ని బాధలతో జీవించే ప్రాణి అయినా కరిగిపోతుంది. ఆ ఆనందంలో ఎంత కాలమైనా......

రాధ : ఒకేగా పొగడుతున్నావే?

మోహ: కాదురాధా!

రాధ : అది కాదు. ముందు కూడికలు.

మోహ: అప్పుడు కూడికలు. (కుర్చీలో కూర్చొని కూడికలు మొదలు పెడ్తాడు.)

రాధ : (వెళ్లి వయ్యారంగా పడకకుర్చీలో కూర్చుంది.)

మోహ: (బిగ్గరగా కూడుతున్నాడు.)

రాధ : అబ్బబ్బ! కొంచెం లోపల కూడుదూ! (చెవులుమూసుకుంటుంది)

మోహ· ఓ-దేవిగారికి అంకెలనే ఆయుధాలయొక్క శబ్దాలు...

రాధ : ఎప్పట్నుంచి దేవిగారు!

మోహ: మన కావలసినప్పట్నుంచి.

రాధ : అంటే?

మోహ: అంతే......

రాధ : (ఏదో మాట్లాడబోయింది.)

మోహ: (తననోటికి చేయి అడ్డంగాపెట్టుకుని) ష్! (త్వర త్వరగా నోట్లోనే కూడుకుంటున్నాడు.)

రాధ : (నవ్వుకుంటూ లోపలకెళ్ళింది. ఇంట్లోంచి హార్మోనియం తీసుకువచ్చింది. కుర్చీలో కూర్చుంది. వళ్లో హార్మోనియం పెట్టుకుంది. హార్మోనియం వాయిస్తోంది.)

మోహ: (ఆనందంగా వింటున్నాడు) చంపేశావ్. (కుర్చీ లోంచి లేచాడు.)

రాధ : ఏమిటి? (అంటూ హార్మోనియం ఆపింది.)

మోహ: (వెళ్లి హార్మోనియం తీసుకున్నాడు. తనకుర్చీలో కూర్చుని వళ్లో హార్మోనియం పెట్టుకు వాయిస్తున్నాడు) రాధా! ఏదైనా నవ్వాడుపట్టె చూడు! దీనికికట్టాలి!

రాధ : ఏం— అది మెళ్లో వేసుకుని వీధిగాయకుడిలా బయల్దేరుతావా?

మోహ: నీవు వీధిగాయకివైతే...

రాధ : ఊఁ బాగానేవుంది.

మోహ: పోనీ, సీటిణే ఓటెయ్యి!

రాధ : ఓహో! (నవ్వుతోంది.)

మోహ: నువ్వు పాడుతూంటే వెనకాల నే హార్మోనియం వాయిస్తోంటే ప్రేక్షకులు జిల్ అయిపోవలసిందే. నీ గానసుధామృతంలో మంత్రిగారు మైమరచి...

రాధ : మైమరచి?

మోహ: అందుకే సీటిణే ఇలాయియ్యి!

రాధ : ఏయ్ మోహన్!

మోహ: (కుర్చీమీదున్న తుండుగుడ్డతీసి కట్టాడు. మెళ్లో వేసుకున్నాడు. వాయించటం ప్రారంభించాడు.)

రాధ : (పాట ప్రారంభించింది.)

(రాధ మోహన్‌ల పాట)

జై జై వీరులమ్ జై ఆంధ్ర వీరులమ్.
ఐశ్వర్యము సౌఖ్యము తీర్చిదిద్దె ప్రఖ్యాతులమ్.
ప్రఖ్యాతిగాంచిన వీరులమ్ – ఆంధ్రా వీరులమ్ ॥ఆంధ్ర॥
భూతలమాయువు ఖగోళ తేజమ్
ధనం సంపద అపూర్వ సౌఖ్యమ్.
అందరమందిగ పొందగ భాగ్యమ్
సమతాధర్మమ్ సమకూరుస్తామ్. ॥ఆంధ్ర॥
కష్టజీవికి ముష్టివానికి
సమిష్టిసుఖములు కలిగిస్తామ్.
బక్కరైతుకు హక్కులు తెస్తామ్.
చక్కనిపాలన సాగిస్తామ్. ॥ఆంధ్ర॥
తరతరాలగా యుగయుగాలగా
స్వర్గసౌఖ్యములు సృష్టిస్తామ్ ॥ఆంధ్ర॥

విశ్వ: (బయటనుంచి వస్తాడు. చప్పట్లుచరిచాడు.) ఓహో – ఏం గానసుధాప్రవాహం. అమోఘం – అద్భుతం.

మోహ: ఎప్పుడు బావా రావటం? (హార్మోనియం ప్రక్కను పెట్టాడు.)

విశ్వ: ఇప్పుడే రావటం. మన ఇంటివద్దనుంచి ఏకాఏకిని ఇక్కడికే వస్తున్నాను. రాధాదేవిగారూ! అమోఘంగా పాడారు. అద్భుతంగా అభినయించారు. ఆ ఫేషియల్ ఎక్స్ప్రెషన్స్(Facial Expressions) ఓహో!

రాధ: నా పేరు రాధాదేవి కాదండీ. రాధ.

విశ్వ : మీ ఇష్టం. మీరేదైతే ఆ పేరుతో పిలవటానికి నాకభ్యంతరం లేదు. ఆఁ మిస్ రాధా!

రాధ : రాధ అనండి సరిపోతుంది.

విశ్వ : చంపేశారు. అలానే కానివ్వండి.

రాధ : కూర్చోండి!

విశ్వ : ఓ - అలాగే కూర్చుంటాను. ఆఁ బావా! నీరాకన్న నీకోసం ఎదురుచూస్తున్నాను. మీ నౌకరు నిర్ణయ్యను పంపిద్దామనుకున్నాను. నేనే స్వయంగా వస్తాను. స్వప్నాన్ని కల్సుకున్నట్లూవుంటుంది. రాధాదేవిగారిని చూసినట్లూవుంటుంది. నిన్ను పిల్చినట్లూ వుంటుంది.

మోహ: (వెడుతూ వాచిలో టైంచూసుకుని) భోజనానికి టైమైంది.

విశ్వ : ఆ, అది మనం పూర్తిచేసే వచ్చాం.

మోహ: బావా! మీరుకూడా వస్తారా?

విశ్వ : నో. నో. మీరు వెళ్లండి. నేనిక్కడ కూర్చునిచూస్తా రొచ్చాక మాట్లాడి......

మోహ: వస్తా బావా! (వెడుతూ) రాధా! (వెళ్లాడు)

రాధ : మంచినీళ్లు తీసుకుంటారా?

విశ్వ : అక్కర్లేదు. గ్రామంనిండా రోడ్లు బ్రహ్మాండంగా వేశారే?

రాధ : ప్రజలందరూ కష్టపడి పనిచేశారు కావలసినరోడ్లన్నీ వేసుకోవడం జరిగింది.

విశ్వ : చంపేశారు. ఇదంతా మాష్టారి కృషిఅనీ- ఆ ఆదర్శ జీవియొక్క ప్రయత్నం అని ప్రజలంతా ఘోషపెడుతూంటే- నోనో- ఆనందిస్తూంటే...

రాధ : ఒక్క మనిషివల్ల అయ్యేదేముంది? గవర్నమెంటు ఏడువేలు ఇచ్చింది. మూడున్నరవేలు పంచాయితీ. మిగిలింది ప్రజలు శ్రమదానం చేశారు.

విశ్వ : ఓ- అల్లాగా?

రాధ : మనగ్రామాల్ని మనమే బాగుచేసుకునే ఒకనూతన శకం నేడు ఆరంభమైంది. ఇది మనదేశానికే శుభోదయం.

విశ్వ : ఎంత అందంగా మాట్లాడారు? మీ విశాలమైన మాటల మరుగున బూర్జువా స్వార్థాన్ని ఎంతచక్కగా కప్పిపుచ్చారు!

రాధ : కప్పిపుచ్చానా!

విశ్వ : అవును. కూలివాళ్ళశ్రమతో నిర్మితమైన ఈరోడ్డుపైన శివరామయ్యగారి కారు తిరగొచ్చు లేదా మా మోహన్ రావులాంటివాళ్ళు మోటారుసైకిళ్ళతో షికార్లు కొట్టొచ్చు.

రాధ : అయితే రోడ్లే అక్కర్లేదంటారా?

విశ్వ : అనను. కాని ఆరోడ్లుకోసం శ్రమదానం చేయటానికి కూలివాళ్ళకునిమిత్తం లేదంటాను. ఏం? శివరామయ్యగారు వారికొడుకులు తట్టలెత్తి రోడ్లువెయ్య

కాదూ! రోజుకు 1-8-0 కూలితెచ్చుకుని కడుపు నింపుకునే కూలివాడికడుపు కొట్టవద్దంటాను. అమాయకుల్ని చేసి వాళ్ళను పొగడి వాళ్ళచేత వెట్టిచాకిరీ చేయించవద్దంటాను. కష్టజీవుల శ్రమతో బూర్జువాలకు పట్టాభిషేకం కట్టవద్దంటాను.

రాధ: అయితే వసూళ్ళన్నీ బూర్జువాలకేఇచ్చి కూలివాడికి వడిచే హక్కు లేకుండా చేయాలని మీసంకల్పమా? ఆఁ విశ్వపతిగారూ! మీరు వర్గవిభజన చేసి బూర్జువాలకు హక్కు ఇచ్చేస్తున్నారు.

విశ్వ: చంపేశారు. మీకింకా అర్థంకాలేదన్న మాట? అయితే చెప్తా వినండి! పరాయిసామ్రాజ్యవాదులుమనల్ని ఘోరంగా పరిపాలించారు.

రాధ: అది అందరకూ తెలుసు.

విశ్వ: ఆ ఇనపపిడికిలినుంచి బయటపడి ప్రజలు అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు.

రాధ: ఆ విషయంకూడా తెలుసు.

విశ్వ: మీరడ్డురాకండి! తెల్లదొరతనం పోయింది. నల్లప్రభువులు వచ్చారు. ప్రజానీకాన్ని దోచుకుతింటున్నారు. అందుకు ప్రభుత్వం సహాయపడుతోంది. మీరు... (భుజంపై చెయ్యేశాడు. కంగారుగ తీశాడు)

రాధ: (నిర్లిప్తతగా చూసింది.)

విశ్వ: ఆఁ... కాదు. మీ అన్నగారు అంటే మాస్టారు పరోక్షంగా సహాయపడుతున్నారు. కాదు ప్రత్యక్ష్యంగానే సహాయపడుతున్నారు. ఇది మహాఘోరం—అన్యాయం

రాధ: ఆవేశపడకుండా అసలువిషయమేమిటో చెప్పండి!

విశ్వ: ఇల్లా అడిగారు బాగుంది మిస్ రాధాదేవి!

రాధ: కాదు రాధ.

విశ్వ: ఓ యస్. రాధా! వినండి! ఆకలి, దరిద్రం, శోకంతో నిండిన యీ దేశాన్ని రత్నాల సీమగా మారుస్తామని ఈనాటి పాలకవర్గం ప్రజల ఓట్లు మళ్ళించుకుని అధికారాన్ని హస్తగతం చేసుకుంది. అలాచేయ లేదు సరికదా అజ్ఞానాంధకారంలో ఆకలితో అల మటించే ప్రజానీకంచేత పంచవర్ష ప్రణాళిక పేరిట వెట్టిచేయిస్తున్నారా అంటే దాన్ని మాస్టారు బల పరుస్తున్నారా అంటే ఏ ప్రజాస్వామిక వాది చూచి సహిస్తాడు?

రాధ: మీరు పొరబడుతున్నారు.

విశ్వ: చంపేశారు.

రాధ: ప్రజలంతా తమిష్టమొచ్చినవారికి – మీకిష్టములేని వారికి–ఓట్లు ఇచ్చారు. వారేగద్దెకెక్కారు. ఇందులో అన్యాయం, అక్రమం ప్రజలకేముంది?

విశ్వ: నేనంటున్నానా!

రాధ: మీరడ్డు రాకండి. వినండి!

విశ్వ : ఓయస్.

రాధ : ఆగండి! ప్రజలంతా పంచవర్ష ప్రణాళికను బలపరుస్తూ శ్రమదానం చేస్తూంటే దానికి మీరు చాలా మంచిపేరు పెట్టారు. పెట్టి అట పెట్టి ప్రభుత్వాన్ని తిట్టటం తప్ప మీకు వేరే కార్యక్రమంలేదు.

విశ్వ : నేను ప్రభుత్వాన్ని తిట్టానా?

రాధ : కాని విమర్శించబోయారు. ప్రజలంతా హృదయపూర్వకంగా సహకరిస్తూంటే మీరు ప్రజల అజ్ఞానాన్ని ఇలా అన్నయ్యా ఉపయోగించుకున్నారు. ద్రోహం చేశాడు అంటారేం?

విశ్వ : అంటాను. తప్పకుండా అంటాను. పూటకు గతిలేని కూలివాణ్ణి పునర్నిర్మాణం పేరిట, త్యాగం పేరిట మాష్టారు అన్యాయం చేస్తూంటే, ఈ కష్టనవాతా నరణంపై నీళ్ళుచల్లుతూంటే......

పంతు: (వీధిలోంచి వస్తాడు.) తథాస్తు ఆ విషయం తేల్చుకుందామనే వచ్చాను. (విశ్వపతినిచూశాడు.) ఏమిటీ శివరామయ్యగారి అల్లుడుగారుకూడా ఇక్కడే వున్నారే?

రాధ : వుండకూడదా?

పంతు: ఎంతమాటన్నావు రాధమ్మతల్లీ? విశ్వపతిగారా— రాజకీయదురంధురుడు. ఇంతటి ప్రభుత్వాన్ని తన వాక్ప్రభావంతో అదరగొట్టేస్తూంటే...అవునుగాని

విశ్వపతిబాబూ! ఎప్పుడొచ్చారు? తమసతీమణి, పితృదేవులువగైరా కుశలమేకదా ?

విశ్వ : ఎవ్విరిథింగ్ ఓ. కె. (Every thing O. K.)

రాధ : (నవ్వి) పంతులుగారికి......

పంతు: అదేనమ్మా రాధమ్మ తల్లీ! అర్థంకాలేదు. యీహాలుణ భాషవ్రంచి చూశావ్రా ?

రాధ : చూడలేదు. వింటున్నా.

పంతు: ఇంతకీ ఆవిషయం......

విశ్వ : అందరూ సజీవులు, సుఖంబు.

పంతు: అంతా భగవద్విలాసం.

విశ్వ : నాన్సెన్స్, పంతులుగారూ! యీ మోడరన్ ఇండియాలో అక్రమం రాజ్యంచేస్తోంది. అన్యాయం పరిపాలిస్తోంది. పాతభావాలు పైకొచ్చి కొత్తభావాలను నాశనం చేయాలని చూస్తున్నాయి.

పంతు : తథాస్తు. వరహాఖరీదుచేసే మాటన్నారు. పాతవాణ్ణి - ఈ గ్రామంలో అనాదినుంచీ మాతాత తండ్రులే కవుళ్లు, కడపాలు వ్రాసేవారు.

విశ్వ : కాదనేవాళ్లెవరూ లేరూ ?

రాధ : ఆలావుంటే......

పంతు: ఢంకా బజాయించి చెప్తాను. కాని విశ్వపతిబాబూ! ఈ మాష్టారికేమిటి చెప్పు ! ప్రజాసేవ అంటాడు. నాకభ్యంతరం లేదు. పోనీడబ్బు తింటాడా అంటే

తినడు. నాకడ్డొస్తాడేమిటయ్యా? నేవ్రాసే కవ్వళ్లు కదపాలు అతను వ్రాస్తాడేమిటి ?

రాధ : ప్రజలకు సహాకారం చేయడం తప్పంటూ రా పంతులు గారూ ?

పంతు : ఎందుకంటాను ? నావృత్తి కష్టం రావద్దంటాను. విశ్వపతి బాబూ విన్నావా ? నేలిటిగెంటువట.

రాధ : విశ్వపతి గారూ !

విశ్వ : ఆఁ ఏమిటి రాధాదేవిగారూ ?

రాధ : యీపంతులుగారికే అధికారముంటే యీగ్రామాన్ని నాశనం చేసేవాడు. బట్టతలకీ, మోకాలికీ ముడేసే రకం.

పంతు: పెద్దవాణ్ని. అంతమాటంటున్నావు. కళ్లుపోతాయి. లెంపలేసుకో !

రాధ : మీపాడుబుద్ధి మార్చుకోకపోతే ప్రజలే లెంపలేస్తారు.

మాష్ట: (వీధిలోంచి వచ్చాడు)

పంతు: మాష్టరుగారూ ! చూశారా - నోటికెంత మాటొస్తే అంతమాటేనా అనటం ? మంత్రసాని పరీక్షప్యాసయ్యాను కదా అని నీ చెల్లెలు విరగబడుతూందయ్యా!

మాష్ట: మిమ్మల్నేమంది ?

విశ్వ : రాధాదేవీ ? నేను మిమ్మల్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

మాష్ట: విశ్వపతీ! సమయానికి మీరు వచ్చారు. కూర్చోండి!
పంతులుగారూ! వెంకయ్య దగ్గర పదిరూపాయలు
స్టాంపులు తీసుకువస్తానని తీసుకున్నారట?

పంతు: ఆహాహా? అబద్ధమాడతాడని నేను మొదటే అను
కున్నాను. పదిరూపాయల స్టాంపులు అక్కరతాయా
అన్నాను. నన్ను పెట్టుబడి పెట్టమన్నాడు. నావల్ల
కాదూ అన్నాను. పదిరూపాయలు నేను అపహరిం
చానని పెద్దమనుషులతోటి - అదే - మీతోటి చెపు
తాడా? అదేమిటో ఇప్పుడే తెగేసి తేల్చుకుంటాను.
(బయటికి కదిలి వెళ్ళబోతాడు)

రాధ: తథాస్తు

పంతు: ఆఁ త-థా-(కోపంగా చూశాడు. వెళ్ళిపోతున్నాడు)

రాధ: (నవ్వుతుంది)

మాష్ట: రాధా! ఎంత చెడ్డా పెద్దవాళ్లని అలా గేలిచేయటం
మంచిది కాదమ్మా.

విశ్వ: పంతులుగారిని చూస్తే నవ్వొబుద్దేస్తుంది లెండి.

రాధ: (లోపల కెళ్లింది.)

మాష్ట: పట్టణవాసాల్లో ఇటువంటి పంతుళ్లు కనుపించరు.
పల్లెల్లో ఇటువంటి పంతుళ్ల పెత్తనాలు...

విశ్వ: ఆయన దేముంది లెండి. మిమ్మల్లోవిషయం అడగాలని..

మాష్ట: అడగండి!

విశ్వ: పంచవర్ష ప్రణాళిక వల్ల ప్రజల కేమైనా లాభముందా?

మాష్టు: ఉపయోగించుకుంటేవుంది. లేకపోతే లేదు.

విశ్వ : అయితే తాబేలునడక అంటారు ?

మాష్టు: అదిమనల్ని బట్టే వుంటుంది. కళ్లుండీ కాగడా కాంతిని చూడలేకపోతే ఎవ్వరూ ఏంచేయలేరు...స్వాతంత్ర్యం వచ్చాక చైనా రెపరెపలాడుతూ ఎలా అభివృద్ధి అవుతోంది? రష్యా ఎంతశ్రమపడి తన దేశాన్ని నిర్మించుకుంది? మనదేశాన్ని మనం నిర్మించుకొనే దానికి దీనిలో వాదాలు, పంతాలు లేవదీస్తారేం ?

విశ్వ : చంపేశారు. అయితే పంచవర్ష ప్రణాళికను నేనర్థం చేసుకోలేదని మీరంటున్నారు.

మాష్టు: కాదు. అర్థంచేసుకోటానికి మీరు ప్రయత్నించలేదని, చేసుకున్నా మీరంగీకరించరని, ఎక్కడో మీరూహించే ఊహాసౌధాలు, మీస్మృతిపథంలో మెరిసే స్వప్నాలు సఫలం కావాలని ప్రయత్నిస్తున్నారని నేనంటున్నాను. మీరనుకునే దూరతీరాల్లోని ఓడ ఈ తీరంచేరదని గుర్తించమని కోరుతున్నాను.

రాధ : (ఇంట్లోంచివచ్చింది. చేతిలో రెండు కాఫీ గ్లాసులున్నాయి)

విశ్వ : మీరు భ్రమపడుతున్నారు. వున్నదానితోనే సరిపుచ్చుకోవాలనుకుంటున్నారు.

రాధ : సరిపుచ్చుకోక చేసేదేమీ లేదు. కాఫీ త్రాగండి!

విశ్వ : చంపేశారు. (నవ్వుతూ కాఫీగ్లాసు తీసుకున్నాడు.)

మాష్టు: బాలారిష్టాలు గడచి యీనాటికి ప్రభుత్వం ఒక స్థితికి వచ్చింది. పంచవర్ష ప్రణాళికను చేబట్టింది. ఎన్నో ప్రాజక్టులు కట్టింది. కర్మాగారాలు నిర్మించింది. రహదార్లు, రైలురోడ్లు ఏర్పరచింది. తిండికరువు తీర్చింది. ఇక గ్రామాల్లో రోడ్లు, వైద్యాలయాలు, విద్యాశాలలు, మురుగుదొడ్లు, నీటిసౌకర్యం ఇవేకదా ఏ ప్రభుత్వమైనా ప్రజలకు సమకూర్చవలసింది? అందుకే పంచవర్ష ప్రణాళిక. ప్రభుత్వం సగం డబ్బు ఇస్తుంది. మిగిలినదాంట్లో సగం పంచాయితీ. మిగిలింది ప్రజలు శ్రమదానం చేయాలి.

విశ్వ : చంపేశారు. దీనివల్ల సోషలిజం రాదండి.

మాష్టు: సోషలిజానికి పురోగమించాలనే ఈనాటి ప్రయత్నం. అందుకే పంచవర్ష ప్రణాళిక.

వీర : (బయటినుంచి వచ్చాడు)

విశ్వ : హుం పంచవర్ష ప్రణాళిక. ఏమిటండి సోషలిజం. అవడి సోషలిజం, ఆముదంజాడీ, నాన్సెన్సు, మంత్రాలకు చింతకాయలు రాల్తాయా? ధర్మప్రబోధంతో హృదయపరివర్తన జర్గుతుందా?

మాష్టు: జరుగుతుందండి.

వీర : అదేమన్నా జరిగిచచ్చేయవ్వారమా ఏమనాన్నా?

రాధ: జరుగుతుంది వీరయ్యా. మనమంతా కష్టపడి కృషి చేస్తే జరుగుతుంది, కాఫీతీసుకో! (గ్లాసు అందివ్వబోతుంది.)

వీర : నాకెందుకులే అమ్మా?

మాష్ట: పరవాలేదు తీసుకో వీరయ్యా!

వీర : (గ్లాసుతీసుకు త్రాగాడు)

విశ్వ : ఏం వీరయ్యా! నువ్విలా వచ్చావు?

వీర : చిన్నమ్మగారు మిమ్మల్ని దగ్గరుండి తీసుకురమ్మన్నారు.

రాధ : మీ అయ్యగారి నెవరైనా ఎత్తుకుపోతారా?

విశ్వ : కాఫీతాగానుగా. తర్వాత వస్తాను వెళ్లు!

వీర : అమ్మగారూ అదేఅన్నారు. అదేం జరిగి చచ్చేయవ్వారంకాదూ అన్నా. కాదు బాడీగార్డులా దగ్గరుండి తీసుకురా అన్నారు. మీరు వస్తారా నేవెళ్లాను. లేదా నేనూ ఇక్కడే కూర్చుంటాను.

విశ్వ : చంపేశావు. పద వెళదాం. (కుర్చీలోంచి లేచాడు) మాష్టారూ! వస్తాను. రాధా దేవి!

రాధ : నాపేరు రాధ.

విశ్వ : చంపేశారు.

వీర : (బయటికెళ్లాడు.)

మాష్ట: మూడు గంటలకి రోడ్డు ప్రారంభోత్సవం జరుగుతుంది. ప్లానింగు మినిస్టరొస్తున్నారు. మీరు కూడా టైంకి తప్పకుండా రండి!

విశ్వ : నేనా? రావటమా? చంపేశారు. అది మనవల్ల కాదు.

రాధ : ఏం - ఎందుకని?

విశ్వ : అడిగారు కాబట్టి మొఖమాటం లేకుండా చెపుతు న్నాను. యీ బూర్జువా మంత్రివర్గాన్నీ, పెట్టుబడి దారీ ఏజంట్లుని, కార్మికవర్గ వ్యతిరేకుల్ని నేను గౌర వించటం కల్లోమాట. మీకు దేశభక్తి వుంటే యీ మంత్రివర్గాన్ని, అది చేసే చేతల్ని వ్యతిరేకించండి ! నేనుమట్టుకు దీన్ని సహించను. ఈ వెట్టి చాకిరిని వ్యతిరేకించి తీరుతాను.

రాధ : నల్లజండాల ప్రదర్శనం ఏర్పాటుచేస్తారా !

వీర : (వీధిలోంచివచ్చి) ఇదేమన్నా జర్గి సచ్చేయవ్వారమా అని నేనన్నాను. కాని చిన్నమ్మగారు......

విశ్వ : చంపేశావు. పద. వస్తా. (బయటకిద్దరూ వెళ్లారు.)

మాష్ట: విశ్వపతిలాంటి ఘనులింకా దేశంలో వున్నారు.

రాధ : ప్రజలెన్నుకున్న ప్రభుత్వంపట్ల అంత నిర్లక్ష్యంగా వున్నాడు.

మాష్ట: తననుకున్న కార్మికవర్గ ప్రభుత్వం ఆయనకు రాలేదు. అందుకు ఆయనకుదుగ్ధ, సరే - దానికేంలే. ఇటు వంటివాళ్లు కొందరు వుంటూనే వుంటారు. ఈప్లాను. (కాగితం తీశాడు)

రాధ : (ప్లాను పరీకిస్తుంది) ఫోర్ బెడ్సు కదూ అన్నయా ? ఇది ఆపరేషన్ రూం, ఇది డాక్టర్స్ రూం, ఇది వెయి టింగు హాలు. బాగుందన్నయ్యా !

శివ : (వీధిలోంచి వస్తూ) మాష్టారూ !

మాష్ట: రండి శివరామయ్యగారూ !

రాధ : చూడు మావయ్యా ! ప్రసూతి శిశుపోషణాలయం ప్లాను. ఫోర్ బెడ్సు. ఆపరేషన్ రూం. డాక్టర్సు రూం. (ప్లానులో చూపిస్తోంది)

శివ : బాగుంది కోడలుపిల్లా !

రాధ : మూడు నెలల్లో పూర్తిచేసేయాలి మావయ్యా !

శివ : శాంక్షన్ కానియ్యి !

మాష్ట: మంత్రిగారితో మనం యీ విషయం గట్టిగా మాట్లాడి......

శివ : ఆఁ మాట్లాడదాం.

రాధ : శంకుస్థాపన ఎవరు చేస్తారు ?

శివ : మా కోడలుపిల్ల చేస్తుంది.

మాష్ట: ఆలూ లేదు సూలూ లేదు కొడుకు పేరు సోమలింగంఅట

శివ : మాష్టారూ ! మనవూరంతా ఒక్కటిగా నిలిస్తే ఏపని నైనా సాధించగలమనే ధైర్యం ఈనాటికి నాకు కలిగింది.

మాష్ట: మీ కృషివల్లే ఇదంతా జరిగింది.

రాధ : మా మామగారు మా మంచివారు. (రాగంతీస్తుంది)

శివ : (నవ్వుతూ) ఉండు కోడలుపిల్లా ! వచ్చే ముహూర్తాలలో మూడు ముళ్లువేయించి......

రాధ : పో మామయ్యా ! ఎప్పుడూ పెళ్లిగోడవే.

(అందరూ నవ్వుతున్నారు)

మోహ: (వీధిలోంచివచ్చి) నాన్నా ! మీరు నాకోసం కబురు పెట్టారట ?

శివ : లేదే ?

మోహ: బావ చెప్పాడు. బావ చెప్పాడు.

వీర : (బయటినుంచివచ్చి) ఇదేమన్నా జరిగి చచ్చేయవ్వా రమూ ఏమన్నానా ?

శివ : ఏమిట్రా ?

వీర : అదేదొరా! ప్రెసిడెంటుగారు మీతో చెప్పమన్నారు. ఎవరో రోడ్డుమంత్రిగారు వత్తున్నారంట. ఊరేగింపు లెగ్గొట్టినారు. మిమ్మల్ని అందర్ని ఏకండీగా వచ్చేయ మన్నారు.

పంతు: (వీధిలోంచివచ్చి) శివరామయ్యగారూ! మీరింకా ఇక్కడే వున్నారా !

శివ : ఆఁ వస్తున్నాం.

బయట: బోలో స్వతంత్ర భారత్ కీ జై !

పునర్నిర్మాణానికి అందరూ-పూనుకోవాలి !

శ్రమదానం చేయాలి !

భూదానోద్యమం వర్ధిల్లాలి ?

మాష్టా: అదిగో వూరేగింపు ప్రారంభించారు పదండి వెడదాం!

పంతు: తథాస్తు పదండి !

(బయట పాట మొదలు పెట్టారు)

లెమ్ము సోదరా బిరానరమ్ము సోదరా !

(అందరు బయట కెళ్లారు)

మోహ: (హార్మోనియం తీసుకు మెళ్లో వేసుకు వాయిస్తున్నాడు)

రాధ : (పాడుకుంటూ లోపలనుంచి వచ్చింది)

లెమ్ము సోదరా! బిరానరమ్ము సోదరా!
తెల్లదొరలు మనరాజ్యం
కొల్లగొట్టి గుల్లచేసె
రత్నగర్భ సీమనేడు
రాళ్ళమయము సోదరా! ॥లెమ్ము॥
తుచ్ఛమైన రాజుపోయి
స్వేచ్ఛాయిత పాలనొచ్చె
యింపుగమన సిరిసంపద
పెంపుజేయ రమ్ము సోదరా ॥లెమ్ము॥
ఆకలి శోకములేని
లోకమునే నిర్మిద్దాం.
స్వర్గానికి పురోగమిద్దాం. ॥లెమ్ము॥

(ఇద్దరూ పాడుకుంటూ బయట కెళ్లారు)

తెర

2 వ. రంగము

(శివరామయ్యగారిల్లు. చూడగానే ఒక ధనికుని ఇల్లని తెలుస్తుంది. తెరలేచింది.)

వీర : (కుర్చీలూ వగైరా సర్దుతున్నాడు. క్షణం గడచింది. వెళ్ళి కుర్చీలో కూర్చున్నాడు. ప్రఖ్యాత నాయకుడు ఉపన్యాసం చెప్పేధోరణిలో నుంచున్నాడు. తుండు గుడ్డ మెళ్ళో సవరించుకున్నాడు.) మహాజనులారా! మీరంతా కష్టపడి రోడ్డేసుకున్నారు. మీకుసినిచూసి నే సంతోసించాను. పబుత్వం ఆసంతపడింది. భారత మాత ఈముద్దుబిడ్డలను చూసి ఉప్పొంగి పోతోంది.

పంతు: (వీధిలోంచివచ్చి మాట్లాడకుండా ప్రక్కన నుంచున్నాడు.)

వీర : చిన్న బడిపంతులు – ఈ మాట్లారు ఆదర్శపౌరుడు. మీ గేమాన్ని ఆ(ఏంటది? మోడల్ విలేజీగా అంటే ఆదర్శ గేమంగా మార్చాలని సూత్తున్నాడు. మీ రంతరూ ఆయనికి వత్తాసివ్వండి! సుఖపడండి! ఇదేమ న్నా జరిగి సచ్చేయవ్వారమా అనిఅనుకుంటున్నారా?

పంతు: తథాస్తు.

వీర : ఏటి పంతులయ్యా! మంత్రిగారు బాగా ఉపన్యాసం ఇచ్చినారా? నేనిచ్చినానా?

పంతు: దంచేశావు.

వీర : ఉంచేయటమేమిటి! కుమ్మేసినాను.

పంతు: కాదు పాడిచేశావు.

వీర : మరేటనుకున్నారు? అవునుగాని పంతులయ్యా! రాధమ్మ, సిన్నయ్యగారు ఏం పాటలు పాడారూ ఏం పాటలు పాడారూ మంత్రిగారే కరిగిపోయారనుకోండి!

పంతు: పాడతారు. పాడరూ? ఐతే తెలిస్తే సరి. ఆమాష్టారున్నారు చూశావా - వారు మిడిసిపడిపోతున్నారు.

వీర : ఆఁ అదేమన్నా జరిగి చచ్చే యవ్వారమా ఏమన్నానా?

శివ : (ఇంట్లోంచివస్తాడు) ఏమిట్రా?

వీర : ఏముంది దొరా! ఆమాట్టారుకుంది చూశారూ - గర్వం మూలానై పోయిందండి.

శివ : సరే - నువ్వు లోపలికెళ్లి పనిచూసుకో. పంతులుగారూ, నిలబడిపోయారు కూర్చోండి.

వీర : ఇదేమన్నా జరిగినచ్చే యవ్వారమా ఏమన్నానా?

శివ : నోర్ముయ్యి.

వీర : అదే దొరా! అదేమన్నా జరిగినచ్చే...... (లోపలకెళ్తాడు)

పంతు: శతునపతీవిరా తండ్రీ. ఆఁ... దానికేంగాని శలవివ్వండి.

శివ : శివరామయ్యగారూ! మీరిలా కూర్చోండి! అని మంత్రిగారెదురుగుండా నన్ను గద్దించి అంటాడా!

పంతు: ఎన్ని వేల గుండెలుండాలండీ మిమ్మల్నిపట్టానికి, అయినా మీరేకోద్దు కాదంటే జరిగేదా?

శివ : హుం జరక్కేం?

పంతు: విత్తనం నాటేవాడొకడు, ఫలితం అనుభవించేవాడొకడు.

శివ : అనుభవిస్తాడు, మనల్ని కాదని ఈవూళ్లో ఎలా బ్రతుకుతాడో చూస్తాను.

పంతు: తథాస్తు - కానివ్వండి.

శివ : అదీ - ఎలా చేస్తే బాగుంటుందంటావు?

పంతు: ఈగ్రామంలో జరిగే ఏపనిలోకూడా వాడిప్రమేయం వుండకూడదు. వాడిమీదవున్నవీ లేనివీ నాలుగు కల్పించి చెప్పాలి. వాడిపరువు తీయాలి.

శివ : అయితే ఈవేళనుంచే కానియ్యి.

పంతు: ఈ లాపాయింటు వినండి, మేస్టారు పిల్లలకు పాఠాలు చెప్పాలి. అంతేగాని గ్రామపెత్తనం చేయకూడదు. ఏదో స్వార్థంకోసం చేస్తున్నాడు. ఇది అందరికీ అర్థమయ్యేదే.

శివ : పంతులుగారూ! అరటిపండువలిచి చేతిలో పెట్టినట్లు చెప్పారు.

పంతు: అంతా తమదయ. మాతండ్రి మీతండ్రిగారి ప్రాపకంలో జీవించాడు. మా తాతగారు మీతాతగారి హయాంలో కాలం చేశారు. మీ అండను నేను బ్రతుకుతున్నాను.

శివ : ఆఁ దానిదేముంది లెండి.

పంతు: తమతో ఒక విషయం మనవిచేసుకోవాలని తమ దర్శనం నిమిత్తం వచ్చాను.

శివ : ఏమిటాపని ?

పంతు: మా ఆవిడ ప్రసవించింది. పురుడు చాలా కష్టమైంది లెండి. ఆ భగవంతునియొక్క చిద్విలాసం, గ్రహపీడ ఆవహించింది. మంత్రశాస్త్రజ్ఞుల్ని గ్రహదోష నివృత్తి చేశాను.

శివ : మీ ఇడవారు క్షేమంగా వున్నారు కదా ?

పంతు: మీ దయవల్ల అంతా సజావుగానే జర్గింది. కాని మా ఆవిడ పథ్యానికి పాతబియ్యానికి చాలా ఇబ్బందిగా వుంది.

శివ : ఆరే మా ఇంట్లోనూ అయిపోయాయ్ !

పంతు: మీరాలా అంటే కాదు, తథాస్తు అనండి.

వీర : (లోపలనుంచి హార్మోని బుచ్చి తీసుకొచ్చాడు) దొరా! అమ్మగారు బత్తాయితొనలు వల్చేసినారు. మిమ్మల్ని రమ్మంటున్నారు.

శివ : పంతులుగారూ, రండి. కాస్తపలహారం సేవిద్దురుగాని.

పంతు: తథాస్తు పదండి.

(ఇదరూ లోపలకు వెళ్ళబోతుంటారు)

మోహ: (లోపలనుంచి వచ్చాడు) వీరయ్యా, ఆహార్మోనియం మాష్టారింట్లో ఇచ్చిరా !

శివ : (తిర్గివచ్చి) వీరయ్యా, పంతులుగారికి కాళ్లు కడుక్కో-
టానికి నీళ్ళు అవీ చూడు. (లోపలకెళ్లాడు)

వీర : అలాగే దొరా. (కూడా అనుసరించాడు)

మోహ: (డ్రాయరుమీదున్న హార్మోనియంవాయిస్తున్నాడు)
వయ్యారి నారాణి రావోయి
తీయనొలపులు, వెంట తేవోయి.

రాధ : (బయటనుంచి పాడుకొంటూ వచ్చింది)
వయ్యారి నారాజ రావోయి
తీయనొలపుల నీజంటనోయి.

మోహ: (హార్మోనియం వాయిస్తూనే వున్నాడు)

రాధ : (పాట సగంలో ఆపు చేసింది.)

మోహ: ఏం ఆపుచేశావు ?

రాధ : వేళాపాళా లేదేమిటి ?

మోహ : మరైతే ఇపుడెందుకు పాడావు ?

రాధ : మరినువ్వెందుకు హార్మోనియం వాయించావు ?

మోహ: వాయించాలనిపించింది.

రాధ : నాకూ పాడాలనిపించింది.

మోహ: అదే – మధ్యలో ఎందుకు ఆపుచేశావూ అని ?

రాధ : మరి నువ్వెందుకు ఆపుచేశావు ?

మోహ: మనిష్టం.

రాధ : మన అంటే ?

మోహ: అంటే రాయల్ వుయ్ ! (Royal We)

రాధ : ఎప్పట్నుంచి ?

మోహ: మనమనుకున్నప్పటి దగ్గర్నుంచీ

రాధ : చొరవ ఎక్కువవుతూందే ?

మోహ: కాక మరేమిటనుకున్నావు? (చేయిపట్టుకొని మీదకు లాక్కున్నాడు)

రాధ : వదులు. ఎవరన్నా చూస్తే నవ్విపోతారు.

మోహ: ఊహూఁ (చేయివదల్లేదు)

రాధ : ఏయ్ మోహన్ ! చేయినెప్పెడుతూంటే!

మోహ: (నవ్వుతూ చేయివదిలాడు.) సుకుమారికి నెప్పిపుట్టిందా? రేపు బిల్డింగుకు తట్టలెత్తినప్పుడుమరి——

రాధ : ఏయ్!

మోహ: అపుడేం చేస్తావు?

రాధ : ఏంచేయాలో నాకు తెలుసులే.

మోహ: నీవేం చేస్తావో నాకూ తెలుసు.

రాధ : ఏంచేస్తాను? సగంబరువు నినెత్తిన పెడ్తాను.

మోహ: అయితే సగంనీవు- సగం నేను.

రాధ : ఇద్దరం కలసి

మోహ: స్వర్గానికి నిచ్చెనవేద్దాం. ప్రణయానికిప్రాణంపోద్దాం

రాధ : ఆఁ.

మోహ: నాభావికి దేవివి నీవు. నీమోవికి

రాధ : చాల్లే ఇక ఆపుచెయ్యి కవిత్వం.

మోహ: ఆపుచేశాను దేవీ! భవదీయ కరుణాకటాక్ష వీక్షణంబు మదీయ హృదయఫలకంబుపై ప్రసరింపజేసి...

రాధ : ఓ ప్రబంధనాయకా! ఆ పూపొదరిండ్లవైపు చని విరహగీతం ఆలపిస్తే; అర్ధాంగి ఆలకిస్తే; అభాగ్యునిపై అనుగ్రహాన్ని వలకబోస్తే......

మోహ: ముగ్ధుడై మగువను దరిజేర్చి హే లలనామణీ! నువ్వెందుకండీ ఎందు పోవుచున్నాళ్ళు? నీ క్రీగంటి చూడ్కుల...

రాధ : పంచదార ప్రవహించిందా? (కిలకిలా నవ్వుతుంది)

మోహ: (కూడా నవ్వాడు.)

రాధ : ఏమిటో నీతోపాటు నేనుకూడా పిచ్చిపిచ్చిగా వాగేశాను.

మోహ: నేనూ అంతేచేశానుగా?

రాధ : ఇలా ఎందుకైపోయామంటావు?

మోహ: ఏమోమరి అర్ధంకావటంల్లేదు.

రాధ : అర్ధంకావటంలేదూ?

మోహ: (నవ్వుతాడు.)

రాధ : కావటంల్లేదూ?(నవ్వుకుంటూ లోపలకెళ్ళబోయింది)

మోహ: ఏయ్ రాధా, ఎక్కడికి?

రాధ : మీ అక్కయ్యను చూడద్దూ?

మోహ: పద. నేనూవస్తా.

(ఇద్దరూ లోనికివెళ్లారు)

శివ : (వచ్చాడు లోపలనుంచి.)

పంతు : (వెనకాలవచ్చాడు) ఇలా చిత్తగించండి! రోడ్డుమీ కృషివల్ల పడింది. పేరుమాత్రం మాష్టారు కొట్టేశాడు. అందులో సందేహంలేదు.

శివ : ఏమిటయ్యా- కొత్తవిషయం కనిపెట్టినట్టు మాట్లాడుతావు?

పంతు: ఘోరఅన్యాయం జరిగింది కదండీ!

శివ : నెమ్మదిగా ఉంటావేమిటి? నా జన్మలో ఇలా పరాభవింపబడలేదు. నన్ను పరాభవించినవాడు బ్రతికి బట్టకట్టలేదు.

పంతు: తథాస్తు. అలానే కానివ్వండి.

శివ : ఏమిటి- విషయం.

పంతు: ఆగ్రహించకండి! అసలు పాయింటు ఏమిటంటే అంటూ- శేషాద్రి, నీలాద్రి, వెంకయ్య, ఉమాపతి, విశ్వపతి ఆఁ ఆఁ విశ్వపతి అంటే అల్లుడుగారు విశ్వపతిగారండీ, బ్రాహ్మణోత్తముడు విశ్వపతి. వీళ్లందరి పత్రాసు తగాయించి గదా ఇవాళ ఆ మేష్టారి పిరగశాటు.

శివ : అవును. ఊరు-నాడు ఏకంచేశారు. మాల-మండి కల్సిపోయారు.

పంతు: అదే నేనూ చెప్తూంటు, ఏదో అనర్థం- పోయేకాలం వచ్చింది.

శివ : చూద్దాం. పిల్లంతా కలిసి ఏంచేస్తారో చూద్దాం.

పంతు: మళ్లీ ప్రసూతి శిశుపోషణాలయం అంటూ బయల్దేరాడే- ఎవరు!

శివ : ఆ మేష్టారేకదటయ్యా?

పంతు: అదేనండి. ఇదంతా ఎందుకు ఆలోచించాడంటారు! ఇదంతా దేశభక్తే నంటారా? స్వార్థం లేదంటారా?

శివ : వాడెందుకు తలపెట్టాడో తలపెట్టనీ. ఏది ఏమైనా సరే - మన కుదిటివాణ్ణి ఒక్కణ్ణికూడా వాడితో కలవటానికి వీల్లేదని చెప్పేయ్ !

పంతు: తథాస్తు - అలాగే చేద్దాం. కాని...మాస్టారి చెల్లెలుంది చూశారూ-రాధ - మంత్రసాని పరీక్షప్యాసై ఇంట్లో కూర్చుందిగా ?

శివ : రాధేలాగైనా మంచిపిల్ల.

పంతు: నేకాదన్నానటండీ? ఆపిల్ల ఉద్యోగం కోసమే ఈ ప్రసూతి శిశుపోషణాలయమంటూ మొదలు పెట్టాడండీ.

శివ : ఆ అమ్మాయికి ఉద్యోగమొస్తే మనకేంలే.

పంతు: మీరా అభిమానాన్ని చంపుకోవాలి. అదివట్టి పిల్లటండీ. రైఫిల్ కదండీ?

శివ : ఓహో! రాత్రి మీటింగులో ఏం పాటలు పాడింది. ఎంత చక్కటి గొంతుక, మళ్ళీ వినాలనిపిస్తూందనుకోండి.

పంతు: దుర్మార్గుడికూ్కడా ఏదో మంచి లక్షణముంటుంది. ఆ అమ్మాయి పాటగురించే ఆలోచిస్తున్నారు గాని మన పరువు ప్రతిష్ఠలు...

రాధ : (లోపల్నుంచి వచ్చింది) మామయ్యా !

శివ : రా కోడలుపిల్లా రా! నిగురించే మాట్లాడుతున్నాం.

పంతు: నూరేళ్లాయుష్షు. శీఘ్రమే కళ్యాణ ప్రాప్తిరస్తు.

శివ : రాత్రి పాట చాలా బాగాపాడావమ్మా.

రాధ : మీ అబ్బాయే నేర్పాడు మామయ్యా!

శివ : మా వాడంత ప్రయోజకుడయ్యాడన్న మాట?

రాధ : మిమ్మల్ని బట్టే మీ అబ్బాయి కూడా.

శివ : దానికేంగాని పెద్దదానివయ్యావు. ఆఁ మీ అన్నయ్య పెళ్ళిముహూర్తం పెట్టిస్తున్నాడా?

రాధ : ఆ విషయం మీరు మా అన్నయ్యనే అడగాలి.

శివ : కోడలుపిల్ల గడుసుదే.

రాధ : మామగారి పోలిక లెక్కడికి పోతాయి మరి.

శివ : మంచి సంబంధం చూసి వెంటనే పెళ్ళి చేయించేస్తానుండు.

రాధ : పో మామయ్యా. ఎప్పుడూ పెళ్ళిగోడవే. నేపోతాను.

శివ : ఆఁ వెళుదువుగాని, ఒక్క పాటపాడు! రాత్రిపాట.

రాధ : రాత్రి విన్నారుగా!

పంతు: పెద్దవారడిగారు. ఇవతల పెద్దవాణ్ని నే కూడా చెప్తున్నాను.

రాధ : అయితే మీ రిక మండేమనుకూడా తగిలించన్నమాట?

మోహ: (వచ్చాడు)

రాధ : హార్మోనియం వాయించండి.

మోహ: నాకు పనుంది. అలా బయటకు వెళ్లాలి.

శివ : వెళుదువుగాని లేరా. ముందు వాయించు. అమ్మాయి పాడు.

మోహ: (హార్మోనియం తీస్తాడు.)

రాధ : మామయ్యా! ఉంగరాలవేళ్ళకి లొంగుతారా? బంగా రపు సంకెళ్ళకి లొంగుతారా ?

శివ : ఏమిటి కోడలుపిల్లా ?

మోహ: దేనికి లొంగేటప్పుడు దానికే లొంగుతారు. కాని ముందుపాడు. నాకూ పనుంది.

శివ : ఇద్దరూ రాత్రిమీటింగులో కలిసి పాడారే-ఆఁ అది...

పంతు: తథాస్తు - కానివ్వండి!

(రాధ, మోహన్ పాట పాడతారు. మొదటి రంగంలోని మొదటి పాట పూర్తిగా పాడారు.)

ఆంధ్రవీరులమ్ జై ఆంధ్రవీరులమ్
ఐక్యము సౌఖ్యము తీర్చిదిద్దే ప్రఖ్యాతులమ్
విఖ్యాతిగాంచిన వీరులమ్ ఆంధ్రావీరులమ్॥

రాధ : వస్తా మామయ్యా!

శివ : వెళ్ళిరా కోడలుపిల్లా!

రాధ : మామయ్యా! మీ అమ్మాయిని పురిటికి హాస్పిటల్‌కి పంపించటం మంచిది. వస్తాను. (బయటకెళ్తుంది.)

(ఎవ్వరూ మాట్లాడ లేదు.)

మోహ: ఏం నాన్నా హాస్పటల్లో చేర్పించటం ?

శివ : పిల్లకాకికేం తెల్సురా వుండేలుదెబ్బ.

పంతు: భేషుగ్గా శలవిచ్చారు. అనాదినుంచీ వచ్చే ఆచారాల్ని కాలదన్ని......

మోహ: పంతులుగారూ! మీరు చూసుకోండి. నాన్నా! పురుడు
కొంచెం కష్టంగా జరుగుతుంది అని చెప్తోంది రాధ.

పంతు: ఏమన్నా జ్యోతిష్యంగిని చదివిందా ?

మోహ: శాస్త్రీయమైన విజ్ఞానంతో చెప్తోంది.

పంతు: ఆఁ మంత్రానికి పక్కు ప్యాసైన సంస్కృతాన నాజ్యోతిష్యాన్నే కాదనగలదా? నేను జాతకం వేశాను. సుఖప్రసవం జరిగి తీరవలసిందే.

శివ : పంతులుగారు మంత్రించి ఉదక మిచ్చారుగా అంటే ప్రసవం సాఫీగా సాగుతుంది.

మోహ: నేచెప్పవలసిందేమిటో చెప్పాను. మీయిష్టం వచ్చినట్టు చేసుకోండి. ఏయ్ వీరయ్యా!

వీర : (లోపలనుంచి వచ్చాడు) దొరా!

మోహ: యీహార్మోనియం పట్టుకెళ్లి మాస్టారింట్లో ఇచ్చిరా!

వీర : (హార్మోనియం తీస్తున్నాడు.)

పంతు: నామంత్ర ప్రభావం సజీవంగా వున్నంతకాలం యీ వూళ్ళో పురుడులన్నీ సవ్యంగా సాగాల్సిందే.

వీర : (హార్మోనియం చంకనెట్టాడు.) ఆఁ ఇదేమన్నా జరిగి సచ్చేయవ్వారమా అని?

పంతు: ఏమిట్రా కూశావ్?

వీర : ఏందో నాసొద నేపడుత్తోంటే నువ్వేందయ్యా పంతులయ్యా?

పంతు: నన్ను మహా లోకువకట్టావ్.

వీర : ఆఁ ఇదేమన్నా జరిగిసచ్చేయవ్వారమా ఏమన్నానా?
(బయట కెళ్లాడు.)

పంతు: ఒరేయి! నీపళ్లు పీకేస్తాను. శివరామయ్యగారూ! చూశారా?

మోహా: (నవ్వాడు)

పంతు: నవ్వుతున్నావా నాయనా! నవ్వు. శివరామయ్యగారూ! శలవు దయచేయించండి! వెళ్లొస్తాను.

శివ : సరే- వెళ్లిరండి!

పంతు: చిత్తం. (వెళ్లబోతూ) ఆఁ మరిధాన్యం-పాతధాన్యం

శివ : ఆలాగే రేపు తీసుకెళుదురుగాని.

పంతు: తథాస్తు- ఆలాగే కానివ్వండి! వస్తాను. (వెడతాడు)

శివ : అబ్బాయ్! నీవగసేం బాగాలేదు. పెద్దలంటే అంత నిర్లక్ష్యం కూడదు. పంతులుగారు సాక్షాత్తూ దేవీ ప్రసన్నులు.

మోహా: అయితే నన్నేంచేయమన్నారు?

శివ : పెద్దలపట్ల వినయవిధేయతలు కలిగి ప్రవర్తించమంటున్నాను.

మోహా: ఎందులోనాన్నా ఆయన పెద్ద? తలనెరిస్తేనేనా పెద్ద? సంస్కారముండద్దూ? సత్ప్రవర్తన అక్కర్లేదూ?

శివ : ఒరేయ్! పెద్దలను కాదన్నవాడెవడూ ఇంతవరకూ బాగుపడలేదు. పంతులుగారేదో పెళ్లిసంబంధం చూస్తే ఆయనమీద విరుచుకుపడ్డావట?

మోహ: ఆయనేపనీ స్వార్థరహితంగా చేయడు. ఆయన ఏపని చేసినా మోసం నిండివుంటుంది.

శివ : ఒంటికాలిమీద లేవకు ఆగవోయి. ఒకేయ్ బోయ్, నువ్వేపిల్లను చేసుకోదల్చావో చెప్పు.

మోహ: ఇప్పుడు నేను పెళ్లి చేసుకోదలచలేను.

శివ : అంటే?

మోహ: నేను పెళ్లి చేసుకోవాలనుకున్నప్పుడు మీతో చెప్తానులెండి. (బయటకు వెళ్లాడు.)

శివ : ఊఁ బాగానేవుంది వ్యవహారం.

విశ్వ : (లోపల్నుంచి వచ్చాడు. పత్రిక చేతిలోవుంది) మామగారూ! చూశారా ఎంత దారుణం జరిగిపోయిందో? నలుగురు అమాయకులను అరెస్టుచేశారు. చంపేశారు. ప్రజాస్వామికానికి గోరీకట్టారు.

శివ : కడితే కట్టనివ్వండి. కొంచెం మనగొడవ చూడండి.

విశ్వ : మీరు అధైర్యపడకండి. అసలు విషయమేమిటో చెప్పండి.

శివ : అబ్బాయి పెళ్ళివ్యవహారంలో పేచీపెట్టేలాగున్నాడు.

విశ్వ : నేను నచ్చచెపుతానులెండి మామగారూ.

పంతు: (గబగబావచ్చి) కొంప మునిగిందండీ.

శివ : ఏమిటండీ!

పంతు: ప్రసూతి శిశుపోషణాలయానికి ఎస్టిమేట్సు మంజూరు అయ్యాయట.

శివ : ఎవరు చెప్పారు ?

పంతు: ప్రెసిడెంటుగారు అన్నారు. తథాస్తు అని మీతో చెప్పుదామని చక్కా వచ్చాను.

విశ్వ : చంపేశారు. మళ్లీ వెట్టిచాకిరీ ప్రజలందరిచేతా మీరు చేయిస్తున్నారన్నమాట?

పంతు: అంత దుర్మార్గులం కాం విశ్వపతిబాబూ !

శివ : మాపార్టీవాళ్లు ఒక్కడు కూడా మాస్టారుతో సహకరించరు.

పంతు: దేవీప్రసన్నుణ్ని. నాకు పేర్లు పెడుతున్నాడు. పైగా శివరామయ్యగారూ !......

శివ : ఏమన్నా అన్నాడా ?

పంతు: అనడానికి ఎన్ని వేల గుండెలుండాలండి ?

శివ : మరి ఏమిటండీ ?

పంతు: తథాస్తు. అదీ మనవిచేస్తున్నాను. మీఅండ ఇంకా వాడికుంటుందని వాడితలంపు.

విశ్వ : మామగారూ ! మీరు మాస్టారుతో కలవటం దేశద్రోహమే. ఎందుకంటారా ? ప్రజలచేత వెట్టి చేయిస్తున్నాడు. పేరుకొట్టేస్తున్నాడు. పైగా విప్లవ పరిస్థితిపై నీళ్లుచల్లుతున్నాడు.

పంతు: అదేకదండీ మావేదుపు. పైగా చూశారూ వూళ్లో దస్తావేజులన్నీ వాడే రాస్తున్నాడు.

శివ : అల్లుడుగారూ! ఈలాజరగకుండా ఏదైనా ఉపాయం ఆలోచించండి.

పంతు: కూలీల్ని అందర్ని కట్టడిలో పెడితే?

విశ్వ : దేర్ యు ఆర్ పంతులుగారూ! గట్టిగా కట్టడి చేయండి. మాష్టారికి ట్రాన్స్ఫర్ ఆర్డరు... ప్రెసిడెంటుగారి పార్టీని కూడగట్టండి. నేనుకూడా మీతో కలుస్తాను. ప్రభుత్వవ్యతిరేక ప్రజాసంఘటన నిర్మిద్దాం.

శివ : చాలా బాగుందండి అల్లుడుగారూ!

పంతు: తథాస్తు. బాగా శెలవిచ్చారు.

విశ్వ : చంపేశారు. అడ్డురాకండి. వెట్టిచాకిరి కూడదు. శ్రమకు తగిన ఫలితం కావాలి! ప్రభుత్వ వ్యతిరేక ప్రజాతంత్రి సంఘటన జిందాబాద్! అంటూ మనం వ్యతిరేక ప్రచారం చేలియా!

శివ : బాగుందండి.

పంతు: తథాస్తు. చక్కగావుంది.

విశ్వ : అంతేకాదు. మన కార్యక్రమానికి అడ్డొస్తే హతం చేస్తాం. వాదనకొస్తే ఓడిస్తాం. సామదానభేదదండోపాయాలను ప్రయోగిస్తాం.

పంతు: ఏలాగైనా రాజకీయధురంధురులు. అహాహా! ఏం చెప్పారండి.

విశ్వ : ఈవేళనుంచే మనకార్యక్రమం ప్రారంభించాలి.

శివ : పంతులుగారూ! మీ బ్రాహ్మణ్యాన్ని కట్టడిచేయండి!

పంతు: తథాస్తు.....ఆలాగే చేస్తాను.

శివ : వీరయ్యా! ఎక్కడకు వచ్చావు? (బిగ్గరగా అరచాడు.)

వీర : (బయటనుంచి వస్తూ) వస్తున్నా దొరా!

శివ : మీ పేట అందరికీ మాస్టారు చెప్పిన ఏపనిలోకీ వెళ్లొద్దని చెప్పు!

వీర : అదేమన్నా జరిగిపచ్చేయవ్వారమా ఏమన్నానా దొరా?

శివ : ఏరా! వళ్ళుపొగరు పెరుగుతూందే?

వీర : అదేంటిదొరా! నేనేటి అన్నాను?

విశ్వ : చంపేశావు నీకు అర్థం కాలేదు. చెపుతాను విను. నీకు బొత్తిగా తెలివి లేదు. కూలివాడు పేదవాడు అవునా?

వీర : అవునండి.

విశ్వ : వాడిచేత కూలియివ్వకుండా పనిచేయించొచ్చా?

వీర : కూడదండి.

విశ్వ : అదే మామగారు చెపుతూంట. మాష్టారు ప్రసూతి శిశుపోషణాలయం అంటున్నాడు. దానికి కూలి లేకుండా పనికి మీ పేటవాళ్లను పోవద్దని చెప్పు.

వీర : ఓల్ రైట్ గా చెపుతానుదొరా!

శివ : ఎవడైనా వెళ్లాడా వీపులు పగులుతాయి. మీ పేట పెద్దకు చెప్పు.

వీర : ఆలాగేదొరా! (లోనికి వెళ్లాడు)

శివ : పంతులుగారూ! ప్రెసిడెంటుగారితో నేను సమ్మతమని చెప్పండి.

పంతు: తథాస్తు- ఆలాగే మనవిచేస్తాను. ఆఁ ఇప్పుడే వెళ్తాను. (కదలబోయాడు) (ఆగాడు)

మాష్టా. (వీధిలోంచివస్తూ) నమస్కారమండి.

విశ్వ : వస్తామాష్టారూ! (సమాధానానికి ఎదురుచూడకుండా లోనికి వెళ్లాడు)

శివ : ఏమిటీ పనిమీదొచ్చారు?

మాష్టా: మన రోడ్డుఎక్కౌంట్సు తయారుచేశాను. చూడండి. (కాగితాలు అందివ్వబోతాడు)

శివ : ఊఁ ఎందుకులెండి చెప్పండి.

మాష్టా: 256 రూపాయలు మిగిలింది.

శివ : ఎలామిగిలింది?

మాష్టా: ఎక్కౌంట్సు చూడండి.

శివ : ఇంజనీరుకు మామూలు, మంత్రిగారి డిన్నరుపార్టీకైన ఖర్చులు అవి కలిపారా?

మాష్టా: లేదండి.

శివ : ఇంజనీరుకి, స్టాఫుకి మూడొందలిచ్చాం. కార్లకి పెట్రోలుకి వందరూపాయలు, డిన్నరుకి రెండువందలయాభై మొత్తం ఆరువందలయాభై కలపండి.

మాష్టా: (మాట్లాడ లేదు.)

శివ : ఆఁ ఎంత నిల్వవుంచన్నావు? అయిదువందల యాభై ఆరుకదూ? యీ ఆరువందల యాభైలో అయిదు వందల యాభై ఆరు తీసేయండి. తొంభైనాలుగు రూపాయలు ఇంకా డెఫిసిట్ (Deficit) నాచేతివదిపడింది. ప్రజలదగ్గర వసూలు చేస్తారో- మీరు పెట్టుకుంటారో వెంటనే నాకు సర్దండి!

మాస్టా: అదేమిటండీ- అల్లా అంటారు?

శివ : ఎలాగనాలి?

మాస్టా: మంత్రిగారికి- డిన్నరు మేం ఇవ్వమన్నామా? కార్లు మీ సొంత బాధ్యతమీదే పెట్టుకున్నారు. ఇంజనీరుకీ వాళ్ళకీ మీరు లంచమిచ్చిన సంగతి మాకేం తెలియదు.

పంతు: తథాస్తు బాగా సెలవిచ్చారు. లంచాలు ఇవ్వందే పనులు సాగుతాయా? మీకు తెలియదు. చిన్నతనం.

శివ : సొమ్ములోకరివి. షోకులోకరివి.

మాస్టా: షోకులకోసమే చేశారా ఇదంతా?

పంతు: ధార్మికుడివి నాయనా నీవు.

శివ : నీకు మేము సమాధానం చెప్పక్కర్లేదు.

మాస్టా: అయితే జమాఖర్చులు?

పంతు: నేను వ్రాశాను. జమాఖర్చులు వ్రాయటంలోనే నా కళ్లు కాయలుకాచాయి.

మాస్టా: సరే- రేపు ప్రజలకే సమాధానం చెప్పుదురుగాని. పంతులుగారూ! ఎంతమంది కొంపలుకూల్చారు?

పంతు: తథాస్తు. మంచిమాట అన్నారు. శెట్టిచేయించి పేరు ప్రతిష్ఠ కొట్టేశానుకదూ?

మాష్టా: అయితే పేరుప్రతిష్ఠలకోసం అన్నమాట!

శివ : మాటలు అనవసరం. డబ్బుమాట ఏం చెప్పారు?

మాష్టా: మీరు డబ్బు కాజేయడానికి పన్నిన కుట్ర ఇది.

శివ : నేకాజేశానా? పళ్ళెదగ్గర పెట్టుకు మాష్టారు కూర్చున్నావా?

మాష్టా: దగ్గర పెట్టుకోవలసింది నేకాదు. మీరు. శివరామయ్యగారూ! ప్రజలు మిమ్మల్ని నమ్మారు. వాళ్ళలో నేనొకడిగా మిమ్మల్ని నమ్మాను. డబ్బు మీచేతికిచ్చాం. కష్టజీవులు తమకండరాల్ని కరగించి తమరక్తాన్ని పిండి సంపాదించినడబ్బు మీచేతిలో పెట్టాం. గ్రామ పెద్దగా నటిస్తూ నమ్మినవాళ్ళకే ద్రోహంచేశారు.

శివ : నోర్ముయ్యి.

మాష్టా: మూయించేరోజు త్వరలోనే వస్తుంది. ప్రజలేమీకు సమాధానం సరైంది చెప్తారు. (వెళ్ళిపోయాడు)

శివ : ఏయ్. ఆగు. డబ్బుకు నోటువ్రాసి కదులు.

మాష్ట: (నవ్వి) శివరామయ్యగారూ! మీరు కలలోవున్నట్లున్నారు. మేల్కొండి. వస్తాను.

శివ : వీరయ్యా!

పంతు: రారా! త్వరగా రారా.

వీర : (వచ్చాడు) దొరా!

శివ : ఇప్పుడెక్కడ కెళ్తావు? నోటువ్రాసి కదులు.

మాష్టా: ఇంకా మీరు కల్పించి బయట పడలేదన్నమాట? మీ వాలికాపు కాదు మీ ముందున్నది. నేను. శివ రామయ్యగారు సరిగా చూడండి. మరివస్తా. (వెళ్లబోయాడు)

శివ : వీరయ్యా.

పంతు: చూస్తావేంరా పట్టు.

వీర : (మాష్టారు దగ్గరకు వెళ్లబోయాడు)

మాష్టా: వీరయ్యా. దగ్గరకొచ్చావా - జాగ్రత్త! కాలం మారింది. మీకు హృదయాలు మారలేదు. బండ రాళ్లు. వస్తాను. హృదయం విప్పి ఆలోచించుకోండి. (వెళ్లాడు)

శివ : (నిర్ఘాంతపోయాడు)

వీర : దొరా! అదేమన్నా......

పంతు: శకునపక్షివిరా తండ్రీ.

శివ : పదండి. వీడిసంగతి ఏమిటో చూస్తాను......బండ రాళ్లు...వీరయ్యా! వెళ్లు, కట్టడిచెయ్యి. పంతులు గారూ_వెళ్లండి-

పంతు: తథాస్తు. ఆఁ వస్తాను. (కదులుతాడు)

తెర

---

3 వ. రంగము

(మాష్టారిల్లు. మొదటిరంగంలోనే వుంటుంది) (తెరతీసింది)

రాధ : (ఆనందంగా పాడుకుంటూంది)

వయ్యారి నారాజా రావోయి
తియ్యనివలపులు పంటచేవోయి ॥వయ్యారి॥
కలలో నామనసు నీమూర్తినే గాంచే
మధుర స్వప్నాలలో నిన్నే పిలిచే ॥వయ్యారి॥
చిరుచిరుగాలులలోనే మురిసి తేలియాడించే
నిలిచినా మదిలోను నీరూపు వికసించే ॥వయ్యారి॥
పసిడికోర్కెలలోన పాటపాడుకుందాము రా
ప్రణయాలయములోన ప్రకాశిద్దాము రా ॥వయ్యారి॥

(బయట తలుపు చప్పుడు)

రాధ : తలుపుతీసేవుంది. రా మోహన్.

వీర : (వచ్చాడు) రాధమ్మగారూ! అదేమన్నా జరిగిచచ్చే యవ్వారమేనా అని ?

రాధ : ఏమిటి నువ్వనేది ?

వీర : అదేనమ్మా! చిన్నయ్యగారి కేదో పెళ్లిచేయాలని పెద్దయ్యగారు సూత్తున్నారు. దేశాలకి దేశాలు పల్లె లకి పల్లెలు అన్నీ తెగతిప్పించేత్తన్నారు లెండి.

రాధ : అల్లాగా. ఎక్కడైనా పెళ్లిసంబంధం కుదిరిందా ?

వీర : ఇంకా లేదనుకోండి. సిన్నయ్యగారేమో ఇప్పుడప్పుడే పెళ్ళి చేసుకోనూ అన్నారంట. పెద్దయ్యగారు నిప్పులు తొక్కుతున్నారు. ఇరవై వేలు కట్నమిత్తామని అప్పారావునుంచెవరో వచ్చారులెండి.

రాధ : మరి మీ సిన్నయ్యగారేమన్నారు?

వీర : అది జరిగి సచ్చేయవ్వారంకాదూ అన్నారు. ఇంటో రామరావణాయుద్ధం అనకోండి. ఇదిగో రాధమ్మా! సిన్నయ్యగారు ఏదో పిల్లను పేమించారుట. అది జరిగిసచ్చేయవ్వారంకాదూ అన్నారు పెద్దయ్యగారు.

రాధ : అల్లాగా ! (దిగాలుపడిపోయింది.)

వీర : యీ గేమానికి పెద్ద. ఆయన్ని ఈ వూళ్లోనే ఎవరైనా వెతిరేకించాలంటే అదేమన్నా జరిగి సచ్చేయవ్వారమా అని? (రాధవైపు చూశాడు.) అదేంటి రాధమ్మా! నేసెప్పేమాటలు మీరు యినుకోటల్లేదేంటి !

రాధ : వాళ్లబ్బాయి పెళ్ళిగురించి నాకెందుకుగాని, నువ్వెందుకువచ్చావో చెప్పు!

వీర : అయ్యగారు కూలీపేటకెల్లి......

రాధ : కూలీల్ని పనిలోకెళ్ళొద్దని చెప్పమన్నారా?

వీర : అమ్మతోడు - లేదండి.

రాధ : పునర్నిర్మాణానికి అడ్డు తగలటం మంచిది కాదు వీరయ్యా. ప్రసూతి శిశుపోషణాలయం ముఖ్యంగా పేదలకే ఉపయోగపడుతోంది.

వీర : మీరేదో ఇలా చెప్పుతారు. అయ్యగారేదో అలా చెప్పుతారు. పంతులుగారు తథాస్తు అంటారు.

రాధ: అయితే పెద్దలందరకు కట్టబెట్టి సాగిస్తున్నావన్నమాట?

వీర : అదేం జరిగిచచ్చే యవ్వారం కాదులెండి. మరి వస్తాను. సెలవిప్పించండి!

రాధ : నీవు చేసేపని సరైందో కాదో కాస్త ఆలోచించు!

వీర : నాకేం తెలుస్తుందండి?

రాధ : నీవు పనిలోకి రావా మరి?

వీర : అదేం జరిగిచచ్చే యవ్వారం కాదండి. వస్తానండి. (వెళ్లాడు)

రాధ : (వెళ్లిన వీరయ్యవైపు చూసింది. ఆలోచనలో మునిగి తేలుతుంది. ఇంట్లోకి తిరిగి వెడుతోంది.)

విశ్వ : (వీధిలోంచి వస్తూ) హల్లో. మిస్ రాధాదేవి! నమస్తే.

రాధ : ఓ...మీరా? ఇల్లా దయచేసేరేం?

విశ్వ : లేతవన్నె గులాబీపువ్వు లెక్కడుంటే అక్కడ భ్రమరాలు సంచరిస్తుంటాయి.

రాధ : ఊఁ ఇంకా?

విశ్వ : ఆ లేగులాబియొక్క తళుకు బెళుకుల్లో......

రాధ : ఓహో......

విశ్వ : ఆహా...ఏం చక్కగా అన్నారు.

రాధ : అంతచక్కగా అన్నానంటారా?

విశ్వ : మీ మాట, ఆమాటయొక్క పొందిక, మీరు ఉచ్ఛరించే ఆక్షరణి...ఓహోహో... ఏం- నాన్సెన్స్- నే ఈమాత్రానైనా అనగలనా?

రాధ : నిజంగా నేనంత బాగా మాట్లాడతానాండీ!

విశ్వ : మీ వాక్చాతుర్యం మీకు తెలియదు. మీరు మాట్లాడుతూంటే సంగీతం ప్రవహిస్తుంది. ఆ సంగీతంలో నా లాంటి అభాగ్యుడు దాకిరెన్నా కానక మైమరచి పోయి-ఓహో...ఏంచెప్పనండీ మిస్ రాధాదేవీ?

రాధ : నన్ను చాలా పొగుడుతున్నారు.

విశ్వ : పొగడ్తలంటే నాకు శుద్ధఅసహ్యం. నేనసలే మెటీరియలిస్టుని. ఉన్న యథార్థాన్ని వచిస్తున్నాను.

రాధ : కాదు- నామీద మీకు చాలాఅభిమానం.

విశ్వ : వ్యక్తి అభిమానమేనా? మీరంటే నాకుచాలాయిష్టం.

రాధ : నేనంటే మీకు చాలా యిష్టమన్నమాట.

విశ్వ : అల్లా నెమ్మదిగా అడుగుతారేమిటి? మిమ్మల్ని తలచుకోని క్షణమంటూ నాజీవితంలో లేదు. మిమ్మల్ని జపిస్తూనే ప్రతిరాత్రీ గడిపేస్తున్నాను. కళ్లుమూసినా తెరచినా నాకళ్లముందు మీరు నాట్యంచేస్తూ కనిపిస్తున్నారు నేను మీ అపూర్వసౌందర్యాన్ని మరచి ఏలావుండగలను?

రాధ : విప్లవారాధన మరచి రాధను ఆరాధిస్తున్నారన్న మాట! ఇంక త్వరగా తరిస్తారు.

విశ్వ : చంపేశారు మిస్ రాధాదేవీ! చల్లకొచ్చి ము-
దాయటం నావల్లకాదు.

రాధ : అయితే చెప్పండి. ఇంతసేపూ ఆగారే! సంక్షేపం
చెప్పండి.

విశ్వ : అదీ...మీరుకాస్త ధైర్యమిచ్చారు. ఇక అంసు
పోతాను.

రాధ : ఎలాగైనా సమర్థులు.

విశ్వ : నాసమర్థత మీకిప్పుడేం తెలుస్తుంది? ముందుముందు
స్వయంగా అర్థంచేసుకుంటారు.

రాధ : అల్లాగా? అయితే విషయమేమిటో చెప్పండి.

విశ్వ : చంపేశావు. మిస్ రాధాదేవీ! ఇంకా నాతో చెప్పి
చాలని ప్రయత్నం చేస్తున్నారా? యీదీనుడి హృ
దయవేదన ఇంకా అర్థంకావటంలేదూ? (రాధ రెం:
చేతులూ పట్టుకున్నాడు) అంతబొత్తిగా తెలివిలే
దానవా రాధాదేవీ?

రాధ : ఏమిటండీ ఇది?

విశ్వ : ఇల్లాచూడు. నా కళ్ళల్లోకిచూడు. నాకళ్ళు నీకోస
ఎంత పరితపించిపోతున్నాయో!

రాధ : ఏమిటండీ ఇది?

విశ్వ : నాబాధ నీకెలాచెప్పను మిస్ రాధాదేవీ! ఇదివరకు
ఒక్క మజ్నునే విన్నావు. సలీంనే చదివావు. ఒక్క

దేవదాసునే కన్నావు. నేను నీముందున్న దాసుణ్ణి చూడలేకపోతున్నావు. (పాదాలమీద పడ్డాడు.)

రాధ : లేవండి! అదేమిటి – కన్నీరు పెట్టుకుంటున్నారేం? డ్రామాలో మీరు విలన్‌గా బాగా పనిచేస్తారండీ?

విశ్వ : చంపేశావు మిస్ రాధాదేవి! నిన్ను హృదయ పూర్వకంగా ప్రేమిస్తున్నాను.

రాధ : అయ్యబాబోయ్ – ప్రేమే. (కుర్చీలో కూలబడింది)

విశ్వ : నిజం. నా హృదయం నీ పాదాలమీద వుంచుతున్నాను. దీన్ని పరిపాలిస్తావో, గంగ కలుపుతావో?

రాధ : ఓ...మిస్టర్ విశ్వపతీ! నిజంగా నన్ను మీరు ప్రేమిస్తున్నారా?

విశ్వ : చంపేశారు. ఇంకా నన్ను అనుమానిస్తున్నారా?

రాధ : అయితే నమ్మమంటారా?

విశ్వ : కావలసిన ఒట్టు వేస్తాను. ఏంచేయమన్నా చేస్తాను.

రాధ : ఇక్కడనుంచి వెళ్ళిపొమ్మంటే వెళ్ళిపోతారా?

విశ్వ : చంపేశావు. నిన్ను వదలి ఒక్కక్షణం బ్రతుకలేను.

రాధ : మరలాగైతే ఎప్పుడు పెళ్ళి చేసుకుంటారు?

విశ్వ : త్వరలోనే చేసుకుందాం.

రాధ : మరి మీ మొదటి భార్య?

విశ్వ : దానిపేరెత్తకు. దానిమాట చెపితేనే కడుపుమండి పోతోంది. బొత్తిగా లెవిల్ లేని మొద్దు. శుద్ధ ఫ్యూడల్ ఎలిమెంటు. బూర్జువా అలవాట్లు అదీని. దానికీ

నాకూజోడా? ఛీ! ఆపెళ్లాంముండ మాట ఎత్తకండి
నేను ప్రోగ్రస్ అవుతూంటే నన్ను వెనక్కు లాగు
తోంది. పక్కా సెక్ట్రియన్. దానికి విడాకులిచ్చేస్తాను.

రాధ : ఆమె ఇవ్వాపోతే?

విశ్వ : అడిగేముంది - దానిదేముంది ?

రాధ : ఎవరితోనా అడక్కాన్నా ?

విశ్వ : చంపేనా సరే దానికీ నీకూపోలిక తెచ్చుకుంటున్నావా
మిస్. రాధాదేవీ? (కౌగలించుకోబోయాడు)

రాధ : ఆగండి.

విశ్వ : ఒక్క క్షణం ఆగలేను. (బిగువుగా కౌగిలించుకో
బోయాడు)

రాధ : (గట్టిగా లెంపకాయ కొట్టింది)

విశ్వ : చంపేశావు మిస్ రాధాదేవీ !

రాధ : కొంచెంవళ్లు దగ్గర పెట్టుకు మాట్లాడండి.

విశ్వ : నన్ను ప్రేమించటం లేదూ ?

రాధ : నీలాంటి నీచులను ప్రేమించటానికి ఇక్కడెవరూ
తేరగా లేరు. కట్టుకున్న ఇల్లాలుకి ద్రోహంచేసి, కన
పడ్డ ప్రతీ ఆడదాన్ని అనుభవించాలనే నీలాటిదౌర్భా
గ్యుడు......

విశ్వ : రాధా శ్రుతిమించుతున్నావు. ఏమైనా సరే నిన్ను
సాధించి తీరుతాను.

రాధ : మీరయితే ప్రేమను ఇంక విప్లవంద్వారా సాధిస్తారా?
(నవ్వుతుంది)

విశ్వ : అర్థాంగా-మాత్రువుగాని ఈ విశ్వపతి అంటే ఏమిటో?
(మీదకు వెళ్ళబోతాడు.)

రాధ : దగ్గరకువచ్చావా-చెంపో దవడ వాయగొడ్తాను. ఆడది ఒంటరిగావుందికదా అని బరి తెగిస్తావా ?

విశ్వ : (వికటంగా నవ్వాడు.) మిస్ రాధా దేవి! మన చేతిలో పడ్డ ఆడది ఎవత్తె తప్పించుకు పోలేదింతవరకూ (కౌగిట్లో బిగించాడు.)

రాధ : (పెనుగులాడుతోంది.) వదులు! లేకపోతే అరుస్తాను.

విశ్వ : (నవ్వాడు.)

రాధ : (మళ్ళీ లెంపవాయగొట్టింది.)

విశ్వ : (నిర్ఘాంతపోయాడు.)

మోహ: (వీధిలోంచివచ్చి విశ్వపతి బుజంమీద చేయివేసి ఒక్కలాగు లాగాడు. లెంపకాయ వేయబోయాడు)

రాధ : (విశ్వపతి కౌగిట్లోంచి బయట పడింది.)

విశ్వ : (మోహన్ నిచూసి నిర్ఘాంతపోయాడు.)

రాధ : మోహన్ ! (మోహన్ మీద వాలిపోయింది)

మోహ: ఏమిటిది ?

విశ్వ : కనిపిస్తూనేవుందిగా ?

రాధ : నీతిలేనిపశువు.

విశ్వ : మహా నీతిగలపడుచు, ఇంతవరకు నేను. ఇక ఈయన కాబోలు. కులట.

మోహ: విశ్వపతీ!

విశ్వ: చంపేశావు. నీకూ కూడా కోపంవచ్చిందే? గాంధీగారి శిష్యుడవు. ఆధ్యాత్మిక చింతనే పరమార్థం...... వీరయ్యా!

వీర: (బయటనుంచివస్తూ) దొరా!

విశ్వ: రా! చెప్పు! నన్ను ఎవరనుకున్నారు? ఈ విడేనా? ఈ పతివ్రతా శిరోమణేనా?

వీర: ఆఁ!

విశ్వ: ఊఁ చెప్పు! (కన్నుగొట్టి) చెప్పరా! ఊఁ

వీర: చి...చి...చిత్తందొరా!

విశ్వ: పో! (వీరయ్యను బయటికి గెంటివేశాడు)

వీర: (వెళ్లిపోయాడు)

విశ్వ: బావా! ఊఁ విన్నావా? (నవ్వాడు) అనాయాచితంగా ఆడది అర్థానికి ఆలింగనంలోకి వస్తుంది. ఈసూత్రం నమ్మకమైన సత్యం. అర్థంచేసుకో. ఆచరించు. ఆనందించు. వస్తా. (వెడుతూఆగి) మిస్ రాధాదేవీ! మన మధ్యజరిగిన వ్యవహారం ఇంతటితో ఆగిపోదు. ఇర్గి కొనసాగిస్తే ఆనందిస్తాను.

రాధ: ఛీ!

విశ్వ: చంపేశావు. వస్తా. (వెళ్లిపోయాడు)

రాధ: చూశావా? ఎంతెంత మాటలన్నాడో? చదువుకున్నాడు. విజ్ఞానముంది. పైగా రాజకీయాల్లో తిరు

తున్నారు. విప్లవం అంటూ అరుస్తారు. ఒంటరిగా ఆడది కనిపిస్తే ఎంత దారుణానికి ఒడిగట్టారో చూశావా? (కన్నీరు పెట్టుకుంది)

మోహ: ఆఁ అలా వంగనాచిలా ఏడుస్తావేం కావాలని పిలిపించుకుని.

రాధ : మోహన్! నీవేనా మాట్లాడుతూంట?

మోహ: అవును నేనే. ఆశ్చర్యంగా వుందా?

రాధ : ఏమిటి? ఆనీచుడు చెప్పింది......

మోహ: కళ్ళతో చూసి, చెవులతో విని నమ్ముతున్నాను.

రాధ : నేను ఏ పాపం ఎరుగను. (చెయ్యి పట్టుకుంది.)

మోహ: ఈ నాటకం ఇంక ఆపు! నేను ఏమీ అమాయకుణ్ణి కాదు.

రాధ : నాటకం కాదు. విశ్వపతి పన్నిన కుట్ర.

మోహ: ఆఁ అల్లాగా? అయితే వీరయ్య చెప్పిందానికి ఏమిటి?

రాధ : అదే నాకు అర్థం కావటం లేదు.

మోహ: నాకు నీ గురించి ఇంతవరకూ అర్థం కాలేదు. ఆశయాలకోసం బ్రతికేదానివి అనుకున్నాను. డబ్బుకు అమ్ముడుపోయేదానివి అనుకోలేదు.

రాధ : మోహన్! అనవసరంగా నన్ను అనుమానిస్తున్నావు నేనే పాపం ఎరుగను. భగవంతుడు సాక్షిగా చెప్తున్నాను. (కాళ్లు పట్టుకోబోయింది)

మోహా: ఛీ. ఛీ. నన్ను, నా జీవితాన్ని నాశనం చేశావు ఛా.
(తోసివేశాడు)

రాధ : మోహన్!

మోహా: మళ్ళీ నా పేరెత్తేవంటే చంపేస్తాను. ఛా థు ఛీ.
(చెయ్యెత్తేడు)

వీర : (వస్తూ) దొరా!

మోహా: (ఆగాడు)

వీర : క్షమించండి. నేను చెప్పిందంతా అబద్ధం దొరా.

మోహా: (వెళ్ళి వీరయ్యను పట్టుకున్నాడు) చెప్పు ఎందుకు అబద్ధం మాట్లాడావు.

వీర : దొరా! ఇంటల్లుడుగారికి భయపడి.

మోహా: నిజంగా? (వదిలేశాడు)

వీర : అమ్మతోడు! కాదమ్మగోరూ! ఏం అనుకోకండి.

మోహా: బయటికి పో. (కుర్చీలో కూలబడ్డాడు)

వీర : (బయటకెళ్లాడు)

రాధ : (దగ్గరకువచ్చి) మోహన్!

మోహా: రాధా! నన్ను క్షమించు. నిన్ను అనవసరంగా నిందించాను. అనకూడని మాటలన్నాను. (కన్నీరుపెట్టుకున్నాడు)

రాధ : ఛ! అదేమిటి?

మోహా: రాధా! (దగ్గరకు తీసుకున్నాడు)

రాధ : (ఆనందంగా చూస్తుంది)

మోహ: రాధా! ఇక మనల్నెవరూ వేరుచేయలేరు రాధా.

పంతు : (ప్రవేశించివచ్చాడు) తథాస్తు. రతీమన్మథుల్లా ఉన్నారు. ఇంకవస్తాను...వస్తాను...(వెళ్ళిపోతున్నాడు)

రాధ }
మోహ } (నవ్వుతున్నారు)

(తెర)

4 వ. రంగము

(శివరామయ్యగారిల్లు 2 వ రంగం లాగునే వుంటుంది.) (తెరలేచింది)

విశ్వ : (కంగారుగా తిరుగుతున్నాడు)

వీర : (దిగాలుపడి వీథిలోంచి వచ్చి లోనికి వెళ్ళిపోయాడు)

విశ్వ : వీరయ్యా!

వీర : దొరా!

విశ్వ : సమయానికి వచ్చి బాగా చెప్పావురా!

వీర : చాలా పాపం చేశానండి.

విశ్వ : ఛా! పాపం-పుణ్యం మనం అనుకోవటంలో వుందిరా! ఇదిగో ఈ పదిరూపాయలు తీసుకో!

వీర : (తీసుకుని) మీరు చాలా మంచోరండి.

విశ్వ : నామంచితనం ముందుముందు చూస్తావుగా! సరే గాని - రాధకు నచ్చచెపుతానన్నావు?

వీర : అదేం జరిగిచచ్చే యవ్వారం కాదు దొరా!

విశ్వ : మహావీరుడులా వరగ జెప్తానని వెళ్ళావుగా!

వీర : ఎల్లాను, రాధమ్మ దగ్గరకు ఎల్లాను. చినబాబుగారితో నీకు పెల్లికాదని పుల్లిరుపు మాటలెన్నో చెప్పాను. మీగురించి చాలా ఘనంగా చెప్పానులెండి. అదేం జరిగిచచ్చే యవ్వారం కాదు అంది. నన్ను చావ మన్నాతా?

విశ్వ : అయింది. అందుకే అనుభవించింది. రెండింటికీ చెడిన రేవడి అయింది. బావ అనుమానిస్తాడు దానిపెళ్లి బావతో జరగదు. దాన్నిమనం ఏలాగైనా వెంటనే మేనేజ్ చేయాలి.

వీర : అదేం జరిగే చప్పే యవ్వారం కాదులెండి.

పంతు: (బయటనుంచి వచ్చాడు) తథాస్తు.

విశ్వ : ఏమిటయ్యా తథాస్తు ?

పంతు: మాస్టారింటికి అలా వెళ్లాను. అక్కడ రతీమన్మథులను చూశాను. తథాస్తు అని ఇలా చక్కా వచ్చాను.

వీర : పురాణాల్లో వుండే రతీమన్మథులు భూలోకానికి వచ్చారా పంతులయ్యా ?

పంతు: ఏడ్చారు నీముఖం. చిన్నయ్య, రాధమ్మ కేళీవిలాసాల్లో తేలియాడుతున్నారయ్యా!

విశ్వ : చంపేశాడు. దాన్ని ఇంకా లవ్ చేస్తున్నాడా !

పంతు: దానికి నన్నేం చేయమంటారు !

విశ్వ : ఏదైనా మార్గం ఆలోచించండి.

పంతు: అదీ - అలా అన్నారు బాగుంది. ఇక్కడో చిన్న కిటుకుంది.

వీర : అదేటో శలవిచ్చుకోండి.

పంతు: రాధ చెడుతిరుగుళ్లు తిరుగుతోందని, అబ్బాయిని బుట్టలో వేసుకుందని, ఇలాజరగనిస్తే చాలా ప్రమా

తం వాటిల్లుతుందని శివరామయ్యగారికి మనం నచ్చ జెప్పాలి.

విశ్వ : చంపేశావు.

వీర : ఆఁ ఇదేమన్నా......

పంతు: శకునపక్షివిరా తండ్రీ. నువ్వు శాస్త్ర వ్యాకులో. విశ్వపతిబాబూ! ఒక్కమాట ఇలా చిత్తగించండి.

విశ్వ : చెప్పండి.

పంతు: రాధమ్మకీ, మోహన్‌కీ పెళ్లి అవటానికి వీల్లేదు.

వీర : అయితే మీకేం?

పంతు: ఓరి అప్రాచ్యుడా! శివరామయ్యగారిక్కి యిరవై వేల రూపాయలు నష్టం పోతుంది. మరి నాకు? ఆఁ ఆఁ ఆఁ నాకేంలేదు. పరోపకారం.

విశ్వ : మీకొక్కమీకేన్ పోతుంది. (దవడలతడుముకుంటాడు) రాధ...హాఁ...తప్పించుకుపోతుంది... పంతులు గారూ! వీరయ్యా! ఈ పెళ్లి జరగటానికి వీల్లేదు.

వీర: ఆఁ ఇదేమన్నా జరిగిచచ్చే యవ్వారమా - ఏమన్నానా?

విశ్వ : చంపేశావు.

పంతు: శకునపక్షివిరా తండ్రీ.

శివ : (ఇంట్లోంచి వచ్చాడు) పంతులుగారు వచ్చారా?

పంతు: చిత్తం.

శివ : ప్రసూతి శిశుపోషణాలయం......

వీర : ప్రాణాలు అయిపోయాయండీ.

పంతు: కట్టుగా పనిసాగిపోతోంది.

శివ : మరి మీరేం చేస్తున్నారు ?

పంతు: మా బ్రాహ్మణ్యం ఒక్కకట్టుడిమీదుంది.

శివ : ఏరా! పిసుకువపేటలవాళ్ళ సంగతి ?

వీర : ఆఁకాడే దొరా! ఆళ్లల్లో చాలమంది ఎల్లిపోయారు దొరా!

పంతు: మన తాలూకంలో ఐక్యత లేదండి. మాలామందితో కలిసిపోయారు. పోయేకాలం.

శివ : అల్లుడుగారూ! ఏదో వ్యతిరేక సంఘటన అన్నారు ?

విశ్వ : నేను చెప్పుకోలేను మామగారూ! ఇప్పటికి ¼ గెయిన్ చేశాం. ప్రభుత్వవ్యతిరేక ప్రజాసంఘటనకు పునాదులు వేశాం. కాని...

శివ : ఏమిటి చెప్పండి ?

విశ్వ : అదే మామగారూ! మాస్టారు కుట్రపన్నాడు. మిమ్మల్ని సాధించాలని ప్లాను వేశాడు.

శివ : అసలేంజరిగిందో చెప్పండి.

పంతు: ఇంకా తాపీగా అడుగుతారేమిటండీ! కొంపలంటుకుంటేనే

వీర : అవును దొరా.

శివ : నాకేం బోధ పడటలేదు.

విశ్వ : రోడ్డువేసి సొమ్ములుమీరు కాజేశారని.....

పంతు: అంతేకాదు, తన చెల్లెలు...వకీ - కాకమ్మ...

వీర : మీ అబ్బాయిగారిని పెళ్లి చేసుకోబోతున్నారట.

పంతు : ప్రారంభం కాకిగోలగా వుంది.

విశ్వ : ఈరోజునే వినలేకపోయాను మామగారూ! భరించలేకపోయాను.

పంతు : అందులోనూ కలవింటికోతా? కాదు. మంత్రసాని పరీక్ష మిగిలింది. మగరాయుడులాగే రోడ్లవెంట తిరుగుతోంది.

వీర : ఒకటే ఎకసక్కెలు బాబూ!

విశ్వ : పోనీ- నీతి నియమం అంటూ ఏమన్నా వుందా? తన పక్ష ప్రతిమగవాణ్ణి ప్రేమించాను అంటూ వెంటబడుతోంది.

వీర : మన విశ్వపతిబాబు ఎనకాల...దొరా!

విశ్వ : వీరయ్యా!

పంతు : చెరువుగట్లు పికార్లు- తోటల్లో రతీమన్మథక్రీడ- అబ్బాయిని బుట్టలో వేసింది బాబూ! ఏం మందు పెట్టిందో ఏమో- దాని చెంగట్టుకు తిరుగుతున్నాడు. ఏం మత్తుమందు చల్లిందో ఏమో?

శివ : ఎంతకాలంనుంచి ఈతతంగం జరుగుతోంది?

వీర : చాలానాళ్ళనుంచి దొరా!

శివ : నాతో ఇంతవరకూ ఎందుకు చెప్పలేదు?

పంతు : పెద్దలు. మీదాకా యీ విషయం రాకుండా వుండా లనుకున్నాం. మేమే చెప్పిచూశాం. మా చేయి జారి పోయింది. మామాట ఖాతరు చేయటంలేదు.

శివ : మిమ్మల్నికూడా ఎదిరించాడన్నమాట?

విశ్వ : చంపేశాడు. నాకే ధర్మపన్నాలు చెప్ప మొదలు పెట్టాడు.

శివ : ఆ. అంత ప్రయోజకుడయ్యాడా?

పంతు . మా ప్టారే తన చెల్లెల్ని మీఅబ్బాయికి అంటగట్టి... మీఅబ్బాయి ఆతని శిష్యపరమాణువు కదండీ? త ద్వారా మీఆస్తిమీద పెత్తనం, ఈగ్రామ పెద్దరికం రెండూ వెలగబెట్టాలని చూస్తున్నాడు.

విశ్వ: మామగారూ! మీరూరుకుంటే లాభంలేదు. వీరయ్యా వెంటనే వెళ్లు! శివరామయ్యగారు మిమ్మల్ని వెంటనే రమ్మంటున్నారని దగ్గరుండి తీసుకురా!

పంతు : తథాస్తు కానీ!

వీర : (బయటికెళ్తూ) ఇదేమన్నా జరిగినచ్చే యవ్వారమా ఏమన్నానా? (అంటూ బయటకెళ్లిపోతున్నాడు)

విశ్వ : చంపేశావురా !

పంతు : శకునపక్షివిరా తండ్రీ!

వీర : (వెళ్ళిపోయాడు)

శివ : పంతులుగారూ ! ఈనాటికి ఇటువంటిఘోరం జరగ బోతోందన్నమాట? తండ్రిని నేను చచ్చాననుకు

న్నాడు. నీతిలేని ఆపిల్లను వీడు పెళ్ళిచేసుకోవాలను కుంటాడా?

విశ్వ : మీరు ధైర్యంగావుండండి మామగారూ! నేనన్నీ చక్కబెడతాను. అమావాస్యకి ఆట ఎలా కట్టించాలో నాకు తెలుసు.

పంతు : దేవీప్రసన్నుణ్ణి. నామీద దుష్ప్రచారం చేస్తున్నాడు. అనాదినుంచీ ఈ గ్రామంలో కవుల్లు. కవ పాటు మాకుటుంబీకులే కదండీ వ్రాస్తూంట?

శివ : అవును. ఇపుడెవరు కాదన్నారు?

పంతు: ఇంకెవరున్నారండీ? వాడే– పడిపంతులు–ఆమాష్టరే. మిడిసిపడిపోతున్నాడు.

శివ : అల్లాగా!

పంతు: నేను లిటిగెంటునట. కోర్టుపక్షీనట. వాడిష్టమొచ్చినట్టు కూస్తున్నాడండి. మీరు రాదుకోకపోతే ఇక గ్రామంలో జీవించలేనండి. (శివరామయ్య చేతులు పట్టుకున్నాడు)

శివ : అధైర్యపడకండి పంతులుగారూ!

విశ్వ : మామగారుండగా మీకేం భయంలేదు. అదిగో! రాధ, మా బావ వస్తున్నారు–రండి! (లోపలకెళ్లాడు.)

పంతు: (కూడా లోపలకెళ్లాడు)

రాధ, మోహ } (బయటనుంచి వచ్చారు)

శివ : నిల్చుండిపోయారేం?... రాధమ్మగారూ! రండి.

రాధ : అదేమిటి మామయ్యా!

శివ : మా సుపుత్రుని వెంటేసుకొచ్చావు?

రాధ : కొత్తగా మాట్లాడుతున్నావేం మామయ్యా?

శివ : నేకొత్తగా మాట్లాడటంలేదు. ఆధునిక నాగరికత నీకు వంటబట్టింది. యోగ్యతను మరచావు. వ్యక్తిత్వాన్ని స్వార్థంతో చూడటానికి నిరాకరిస్తున్నావు.

మోహ: ఏమిటి నాన్నా?

శివ : నీవు అక్కడ కాగరా అబ్బాయి. ఏమమ్మా రాధమ్మా! నీకో సలహా చెప్పాలనుకుంటున్నాను. నీ ఊహాసౌధాలు పేకమేడలని గుర్తించుకో! కుటిలుని చెల్లెలుగా జన్మించావు.

రాధ : మామయ్యా!

శివ : అరవక విను. జిత్తులమారితనంతో కలవారి కుర్రవాణ్ణి పెళ్ళి చేసుకోవాలనుకోకు. అది కల్లోకూడా జరగదు. యీ శివరామయ్య బ్రతికుండగా అది సాధ్యంకాదు.

మోహ: నాన్నా!

శివ : ఆఅమ్మాయి కేదిచెప్పానో నీకూ అదేచెప్తున్నాను. అంతస్థులు చూసుకుని వ్యవహరించు!

మోహ: నాన్నా! మీరేమైనా అనండి. రాధా, నేను పెళ్ళి చేసుకోవాలని నిర్ణయానికి వచ్చాం.

శివ : ఎవరిచ్చార్రా మీకీ అధికారం?

మోహ: మేమేమీ పాలుతాగే పిల్లలంకాం.

శివ : అయితే ప్రయోజకులయ్యారన్నమాట! అయ్యారే దానికి నాతో చెప్పటమెందుకు?

మోహ: పెద్దలంటూ వున్నారుగా బట్టి మీతో చెప్తున్నారు

శివ : చావలేదని చింతించావు. ఇంకా నేను ఎందుకు బ్రతికున్నానా అని నువ్వు దిగులుపడుతున్నావు.

మోహ: అల్లా కల్లో కూడా అనుకోలేదు నాన్నా!

శివ : కల్లబొల్లిమాటలు కట్టిపెట్టు. రాధమ్మా! ఈరోజు నుంచి నువ్వు మాయింటికి రావటానికి వీల్లేదు. వెళ్లిపో. (కుర్చీలో కూర్చున్నాడు)

రాధ : మామయ్యా! మమ్మల్ని న్యాయం చేయకండి. ఎంతో ప్రేమతో 'కోడలుపిల్లా' అని పిల్చేవారు. ఈ వేళ మీటో ఇలా మారిపోయారు. కనికరించి అంగీకరించండి మామయ్యా.

శివ : కోడలుపిల్లా అనిపిల్చి కుటుంబానికి కళంకం తెచ్చుకున్నాను. కొరివిలా కుర్రాణ్ణి కాల్చుకుతింటున్నావు.

రాధ : మామయ్యా!

శివ : ఫో! ముందుబయటకుఫో! (రాధను కాలితో తన్నాడు)

రాధ : (క్రిందపడిపోయింది) మామయ్యా!

మోహ: నాన్నా!... (క్రిందపడ్డ రాధను లేవదీశాడు) చాలా అన్యాయం నాన్నా!

శివ : నోర్మూయ్యి.

మోహ: మీముందు నోరుమూసుకుని చాలా కాలంనుంచి వున్నాను. గౌరవంగా అంగీకరిస్తారా మా పెళ్ళికి అంగీకరించండి. లేదా- మేమే పెళ్లి చేసుకుంటాం.

శివ : ఏమిట్రా కూశావు ? (లెంపకాయ కొట్టాడు)

రాధ : మామయ్యా !

శివ : మామయ్యా...కళ్లున్న ఏదరిద్రుడూ నిన్ను కోడలుగా అంగీకరించడు. శీలాన్ని బజారులో వెలకువిక్రయించే వేలయాలికీసీకూ తేడా ఏముంది ?

మోహ: నాన్నా!

రాధ : ఇలాంటి అపనింద కూడా వేయడానికి తెగించారన్న మాట ! తర్వాత మీరే పశ్చాత్తాప పడ్తారు. వస్తాను మామయ్యా. (వెళ్లిబోయింది)

శివ : మామయ్యా...అలా పిలవద్దని చెప్పలేదూ ?

రాధ : మీకు పిలవద్దని చెప్పినా తప్పకుండా అలాగే పిలుస్తాను. మీఅబ్బాయి, నేను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాం. కాబట్టి మీరెలాగూ నామామయ్యే. నేనెలాగూ మీకోడలు పిల్లనే.

శివ : బరి తెగించావు పోకిరీముండ.

రాధ : అనవసరంగా ఆడిపోసుకోకు మామయ్యా. పోకిరీ... హుఁ ఎంతమాటన్నావు ? మామయ్యా ! కులానికి కళంకం కదూ ? మీ అల్లుడుగారు... హుఁ విశ్వ

పతి...విశ్వానికే పతి...ఆయన పోకిరీతనాన్ని మీకు చేతనైతే అరికట్టండి. మన కుటుంబగౌరవంపోతుంది. కాబట్టి నేను చెప్తున్నాను, వస్తాను. (వెళ్లిపోయింది)

మోహ: (రాధవైపే చూస్తున్నాడు)

శివ : ఏమిట్రా అలాచూస్తున్నావు?

మోహ: నాన్నా! మీవ్వరు చెడు మాటలఁని రాధను అనవసరంగా నిందించారు.

శివ : తలతిరుగుడు ఇంకా తగ్గలేదూ? పంతులుగారూ! ఇలారండి.

పంతు: (లోపలనుండి వచ్చాడు)

శివ : మీరు చూసుకొచ్చిన సంబంధం విషయం మావాడికి చెప్పండి.

పంతు: చిత్తం. అలాగే. అమ్మాయి పట్నంలో స్కూల్ ఫైనల్ చదువుతోంది. గాత్రాసికా - సంగీత సరస్వతి. శరీరచ్ఛాయ అంటారా - మెడమీద తలకాయ వున్నవాడెవడూ వేలుపెట్టి చూపించడానికి వీల్లేదు.

విశ్వ : (లోపల్నుంచి వచ్చాడు) కట్నమెంతండీ పంతులుగారూ?

పంతు: అదీ మనవి చేస్తున్నాను. ఇరవైవేలు రొఖ్ఖం - కరుకులు వెండి పళ్లెంలో పోసి పెళ్లి పీటలమీద పోస్తారు. ఇంకా......

మోహ: మీరంతా కట్టకట్టుకుని చావండి.

శివ : ఒకేయ్!

మోహ: నేను రాధను తప్ప ఇంకెవరినీ పెళ్లి చేసుకోను నాన్నా!

శివ : ఆంయ్!

మోహ: ఆంయ్ లేదు. గీంయ్ లేదు. నా నిర్ణయం ఇంతే. రాధ ఈ ఇంటికోడలు కావల్సిందే. (లోపలకు వెళ్లి పోతున్నాడు)

విశ్వ : హుం చంపేశావు.

పంతు: ఆం ఏదో కుర్రతనం. మీరీ సంబంధానికి ఊం అనండి. ఇరవై వేల కట్నాలు. ముహూర్తం పెట్టించుకు వచ్చేస్తాను.—ఊం తథాస్తు అనండి.

వీర : (బయటనుంచి వస్తూ) ఆం ఇదేమన్నా జరిగిసచ్చే యవ్వారమా ఏమన్నా నా?

పంతు: శకునపక్షివిరా తండ్రి.

వీర : మాష్టరుగారు మొత్తంమీద వత్తన్నారండి.

మాష్ట: (వచ్చాడు) ఎందుకు – పిల్చారట?

పంతు :
విశ్వ :
వీర : } (లోపలకు వెళ్లారు)

శివ : కూర్చోండి మాష్టారుగారూ!

మాష్ట: అక్కర్లేదు. చెప్పండి.

శివ : మా అబ్బాయి మిాశిష్యుడు. అందుచేత మిాక్కూడా కొంత బాధ్యతవుంది.

మాష్ట : అదేమిటో చెప్పండి.

శివ : మా అల్లుడుగారి ఫ్రెండ్. వెంకటపతిగారు. వారి అమ్మాయి ఇరవై వేల కట్నంతో మా అబ్బాయికి పెళ్లిఖాయపర్చాం.

మాష్ట: చాలా సంతోషం.

శివ : పెద్దఎత్తున పెళ్లి చేయాలను కుంటున్నాను. ఒక్కడే కొడుకుకదండీ ? మిారు మాట్లాట్టం లేదు.

మాష్ట: ఏం మాట్లాడమంటారు ?

శివ : పెళ్లి విషయంలో మిారుకూడా బాధ్యత వహించాలి.

మాష్ట: నావల్ల ఏం అవుతుందో చెప్పండి. తప్పని సరిగా చేస్తాను.

శివ : మిాసహాకారం వుంటుందని నాకునమ్మకమే. అందుకే పిలిపించాను.

మాష్ట: శలవిప్పించండి. వెళ్లొస్తాను. (వెళ్లబోతున్నాడు)

శివ : మాష్టరుగారూ ! ఒక్కమాట. నాకు నిందలు వేయటం అలవాటులేదు. మనిద్దరికీవున్న స్నేహాన్ని బట్టి చెప్తున్నాను.

మాష్ట: చెప్పండి.

శివ : ఆడపిల్లల నముపులో పెట్టి వుంచటం ఎప్పుడూమంచిది. మిారాధకు వెంటనే పెళ్లి చేయండి.

మాష్ట: మా విషయం మేం చూసుకుంటాం లెండి.

శివ : అనే మునకర పెట్టారు. కాలుజారాక కలిసిరాదు. మీ రాధ ప్రవర్తన ఈ మధ్య మరీ పాడైంది.

మాష్ట: శివరామయ్యగారూ !

శివ : కోపగించకుంటే ప్రయోజనం లేదు. వున్నమాట చెప్తున్నాను. తోటల్లో షికార్లు......ఇక నాచేత చెప్పించకండి. గుట్టుగా పెళ్లి చేసి ఒక యింటిదాన్ని చేయండి.

మాష్ట: ఇదంతా నన్ను నమ్మమంటారా ?

శివ : మీరాధమీద నింద వేయవలసిన అవసరం నాకేంలేదు. ఇప్పటికే బరి తెగించింది. వెంటనే పెళ్లి చేయండి. డబ్బు అవసరమైతే నన్నడగండి. సర్దుతాను.

మాష్ట: (చాలా బాధపడిపోయాడు. మాట్లాడకుండా వెళ్లి పోతున్నాడు.)

శివ : వెళ్లండి. వెంటనే పెళ్లి చేయండి.

మాష్ట: (వెళ్లిపోయాడు)

శివ : (చుట్ట అంటించుకున్నాడు. చిరునవ్వుతో. లోపల కెళ్లాడు)

విశ్వ :
పంతు : } (నవ్వుకుంటూ వచ్చారు)
వీర :

వీర : (బ్రాంది సీసా చేతిలోవుంది. కాస్త త్రాగి.) మామ బాగా వుందిదొరా!

విశ్వ : వీరయ్యా! ఈవంద తీసుకో. (ఇచ్చాడు)
వీర : (తీసుకున్నాడు)
పంతు: మనిషినిలువునా ఒకదెబ్బకు చావాలి.
విశ్వ : పిల్లను నాప్రక్కకు చేర్చాలి. (నవ్వాడు. చేతిలో కైజారు వుంది)
పంతు: తథాస్తు. కానీ.
వీర; ఆఁ ఇదేమన్నా జరగి సచ్చేయవ్వారమా ఏమన్నానా?
విశ్వ : చంపేశావు.
పంతు: శకునపక్షివిరా తండ్రి.
వీర : చూడు దొరా! ఇప్పుడే చేసికొస్తాను.
విశ్వ : రాత్రికి......రా! (కైజారు పైకి క్రిందికి గెంటుతేస్తున్నాడు)
వీర : అంతే దొరా! (కైపులో మునిగి తేలుతున్నాడు)
పంతు: తథాస్తు. కానీ. విశ్వపతిబాబూ! శెలవిప్పించండి. (వెళ్లబోతాడు)
విశ్వ : వెళ్లిరండి. (నవ్వుతాడు)
వీర : అదేమన్నా జరిగిసచ్చే యవ్వారమా!

(అందరూ నవ్వుతారు)

(తెర)

౫ వ. రంగము

(రాత్రి సమయం. మాష్టారిల్లు. పడకగది. పట్టెమంచము. పక్క వేసివుంది. దిండ్లపైన పూలు - వాడిపోయినవై చెదిరిపోయి వున్నాయి. గోడకు వీణ ఒక క్యాలెండరు వ్రేలాడదీయబడివుంది. తెరలేచింది)

రాధ : (తెల్లచీర కట్టింది. విషాదగేయం పాడుతుంది)

పున్నమి వెన్నెల నెలరేడు కను
సన్నల కనరాడు - నాప్రియుని జేరెదనా ॥పున్నా॥
అందము చిందెడి సుందరరూపుడు ఎందు దాగెనో
ఆనందము అందుకోబోయి నిందలపాలైతి
ముచ్చటలు ముగిసిపోవునా - మది
విచ్చిపోవునా నాప్రియుని జేరెదనా ॥పున్నా॥
ఆడుచు పాడుచు వేడుక మురిసె యీనాడే తీరెనా
తోడు లేదు. నీడ లేదు. జోడెవరూ లేరూ
భోగంబే త్యాగంబాయెనా అది
యోగంబాయెనా - నాప్రియుని జేరెదనా ॥పున్నా॥

మాష్టు: (వీధిలోంచి వచ్చాడు. చాలా చిరాకుగా వున్నాడు)
రాధా! (గర్జించాడు)

రాధ : (పాట ఆపింది)

మాష్టు: ఎంతపని చేశావు రాధా!

రాధ : ఏమిటన్నయ్యా?

మాష్టు: నంగనాచిలాగ పైగా అడుగుతున్నావా! లోకం కోడై కూస్తోంది.

రాధ : ఏమిటి కూస్తోంది ?

మాష్టు: నాకిలా పంచేలా చేశావు. నా వంశ, ప్రతిష్ఠ, పరువ గౌరవం మంటకల్పావు.

రాధ : నాకేం అర్థం కావటం లేదు.

మాష్టు: ఎలా అర్థమవుతుంది! కళ్లు మూసుకున్నా, నుదురు కొట్టు— ఛీ! ఎందుకూ బ్రతుకుతున్నాను?

రాధ : ఇంతకీ నన్ను చావమన్నావా ?

మాష్టు: నా చెల్లెలు రత్నం అనుకున్నాను. రంగరాణి. బొమ్మ కాదు అనుకోలేదు. నీతిలేకుండా బరితెగించి...

రాధ : తప్పు చేయి అన్నయ్యా. ఇన్నేళ్ళ మధ్యాహ్నం శివ రామయ్యగారు కూడా ఇలానే ఒంటి గా. నువ్వు కూడా అల్లానే తయారవుతున్నావు. ఆడపిల్లకు ఎంత లోకువ ?

మాష్టు: చేయని పాపాన్ని కప్పిపుచ్చుకోడానికి పైగా నీతులు వెతుకుతున్నావా ?

రాధ : అన్నయ్యా! నేనే పాపం చేయలేదు నమ్ము నాటిగా చెప్తున్నాను. నమ్మితే నమ్ము నమ్మకపోతే మానేయ్!

మాష్టు: ఎంత ధీమాగా చెప్తున్నావు ?

రాధ : నేను నిష్కళంకంగా వున్నప్పుడు ధీమా కాక ఏమిటు న్నయ్యా? పరాయివాళ్లు మాట్లాడినట్లు మాట్లాడు తున్నావు.

మాష్టా: ప[illegible]శిల్పం మీద పట్టుబట్టాల్సిన అవసరం
ఏ[illegible]? రాధా, నాయింటో [illegible]గా ఉండ
టానికి [illegible] రాధా. ([illegible])

రాధ: ([illegible])

మాష్టా: ([illegible] వెళ్ళి [illegible]. [illegible] రెండు
[illegible] ల్తో [illegible])

రాధ: ([illegible] గా లేచి[illegible]) అన్నయ్యా! నీ[illegible] నన్ను
[illegible]ట్టున్నది?

మాష్టా: ([illegible])

రాధ: ఎంతో ప్రేమతో పెంచావు. విజ్ఞానాన్నిచ్చావు. మని
షిలా తయారు చేశావు.

మాష్టా: కాని రాతి శిలగా మారిపోయావు.

రాధ: అన్నయ్యా!

మాష్టా: రాయిని సాన బెట్టి రత్నంగా చేశాననుకున్నాను. ఆత్మ
స్వయంప్రకాశంగా జీవిస్తావనుకున్నాను. నా కృషి అంతా
బూడిదలో పోసిన పన్నీరు అవుతుందనుకోలేదు.

రాధ: పొరబడుతున్నావన్నయ్యా.

మాష్టా: ఇంతవరకు పొరబడ్డాను. ఇక పొరబడను. వెంటనే
కదలిపో. లేదా— నీ రక్తాన్ని కళ్ళచూస్తాను.

రాధ: నిజం నీ కడమీద తెలుస్తుంది. వస్తానన్నయ్యా!
(వెళ్లింది)

మాష్టా: (దిగ్భ్రాంతుడయ్యాడు.) రాధా!

రాధ: (నెమ్మదిగా వచ్చింది.) పిల్చావా అన్నయ్యా?

మాష్టా: లేదు. వెళ్లు. వెళ్ళిపో. వెళ్ళిపో. (మంచంపై కూలబడ్డాడు)

రాధ: ఒక్క క్షణం కూడా ఈ ఇంట్లో వుండనన్నయ్యా! ఒకరక్తాన్ని పంచుకు పుట్టాం. రక్తబంధం గూర్చి మాటకంటే కూడా నాకు స్వార్థానికి మాత్రమే నువ్వు విలువ నిచ్చావు. నేనున్నాను. కాని ఒక్క మాట చెప్పి వెడ్తాను.

మాష్టా: నేను వినదల్చుకోలేదు.

రాధ: కాని నే చెప్తానన్నయ్యా! నువ్వు వినితీరాలి.

మాష్టా: (మాట్లాడ లేదు. నివ్వెరపోయి చూశాడు.)

రాధ: నివ్వెరపోకన్నయ్యా! నిజాన్ని ధైర్యంగా ప్రకటించమని నువ్వే చెప్పావు. అబద్ధం నిజాన్ని అలుముకున్నప్పుడు ధైర్యంగా ప్రతిఘటించాలని చెప్పావు. రెండు ముక్కలు చెప్పి వెళ్లిపోతానన్నయ్యా. మోహన్, నేను ప్రేమించుకున్నాం. పెళ్లి చేసుకోవాలనుకున్నాం. శివరామయ్యగారు కాదన్నారు. పైగా లేనిపోని నిందలు నామీద వేశారు. ఆ నిందలన్నీ తప్పన్న కొడుకుని కొట్టారు. కట్నంలో కమీషను కోసం పంతులు, నేను తనకు లొంగలేదని విశ్వపతి...

మాష్టా: ఆ, విశ్వపతి? (ఆశ్చర్యపోయాడు)

రాధ: అవును. కట్నాన్నాశించి శివరామయ్యగారు నేను చెడిపోయానని, నీతితప్పానని, తోటల్లో షికార్లు

మాష్టా: పాపాయిగాళ్ళు! నీమీద పగబట్టాన్నా? అవసరం ఏమచ్చింది? ఛీ. నాయింట్లో జ[illegible]గాముండ టానికి వెళ్లేసు ఛీ. (జబ్బునట్టాగా [illegible].)

రాధ: (పోయి క్రిందపడిపోయింది)

మాష్టా: ([illegible] మిరాన్ని నెప్పి [illegible]న్నాను. [illegible] రెండు [illegible]లో [illegible]ట్టున్నాను)

రాధ: (నెమ్మదిగా లేచింది) అన్నయ్యా! నీకేనా నన్ను [illegible]టున్నది?

మాష్టా: ([illegible] ట్టాడు లేదు.)

రాధ: ఎంతో ప్రేమతో పెంచావు. విజ్ఞానాన్ని చెప్పావు. మనిషిలా తయారుచేశావు.

మాష్టా: కాని రాక్షసిగా మారిపోయావు.

రాధ: అన్నయ్యా!

మాష్టా: రాయినిసానా పెట్టి [illegible]గా చేశాననుకున్నాను. అది గృహిణిగా జీవిస్తావనుకున్నాను. నా కృషి అంతా [illegible] మన్ను [illegible] అనుకోలేదు.

రాధ: పొరబడుతున్నావన్నయ్యా.

మాష్టా: ఇంతవరకు [illegible] పొరబడ్డాను. ఇంక పొరబడను. వెంటనే కదలిపో. లేదా— నీ రక్తాన్ని కళ్ళచూస్తాను.

రాధ: నిజం నిరకడమీద తెలుస్తుంది. వస్తానన్నయ్యా!
(వెళ్లింది)

మాష్టా: (దిగ్భ్రాంతుడయ్యాడు.) రాధా!

రాధ: (నెమ్మదిగా వచ్చింది.) పిల్చావా అన్నయ్యా?

మాష్టారు: లేదు. వెళ్లు. వెళ్ళిపో. వెళ్ళిపో. (మంచపై కూలబడ్డాడు)

రాధ: ఒక్క క్షణం కూడా ఈ ఇంట్లో వుండనన్నయ్యా! ఒకర క్కొళ్ళు పంచుకు పుట్టా, రక్తబంధు[illegible] [illegible]టకంటే కూడా [illegible] నువ్వు విలువ నిచ్చావు. నేను [illegible]. కాని [illegible] చెప్పి వెళ్తాను.

మాష్టారు: నేను. వినదల్చుకోలేదు.

రాధ: కాని చెప్తానన్నయ్యా! నువ్వు వినితీరాలి.

మాష్టారు: (మాట్లాడ లేదు. నిశ్శబ్దంగా [illegible]).

రాధ: [illegible]న్నయ్యా! నిజాన్ని ధైర్యంగా ప్రకటించమని నువ్వే [illegible]. [illegible] అలము కున్నప్పుడు ధైర్యంగా [illegible] చెప్పావు. [illegible] వెళ్లిపోతానన్నయ్యా మోహన్, నేను ప్రేమించుకున్నాం. పెళ్లిచేసుకో [illegible] శివరా[illegible] కాదన్నారు. పైగా [illegible] అనిందలన్నీ తప్ప న్నెందుకు[illegible]ట్టారు. కట్నంలో [illegible]నుకోసం [illegible]లు, నేను [illegible] లోంగి లేదని [illegible]...

మాష్టారు: ఆ, నిజమా? (ఆశ్చర్యపోయాడు)

రాధ: అవును. కట్నాలకాశించి శివరామయ్యగారు నేను చెడిపోయానని, నీతితప్పానని, తోటల్లో [illegible]

కొడుతున్నానని, ఊరు, నాడు వాళ్లిష్టమొచ్చినట్లు, ప్రచారంచేశారు. అసలు విషయమిది. నువ్వు నమ్మితే నమ్ము లేకపోతే లేదు. తోబుట్టువు మాట కంటే పరాయివాళ్ళ మాటకే విలువనిస్తున్నావు. ఎంతమారిపోయావు అన్నయ్యా! (కన్నీళ్ళు బొట బొటా కార్చింది.) మళ్లీ యీజన్మలో నిన్ను కలుసు కోనన్నయ్యా! వెళ్లిపోతునానన్నయ్యా! (ఏడుస్తూ బయటకెళ్లిపోతోంది)

మాష్టా: (దిగ్భ్రాంతుడై నాడు)

నేపథ్య సంగీతం.

ఆధ్యాత్మ చింతకు నిలయమా ఆంధ్రసీమ
దుష్టశక్తులుపుట్టి - నిష్టురోక్తులు మోప
రక్తసంబంధమే తెగి - రాళ్ళపాలగానుండె
అన్నె మెరుగనిచిన్నారిని-మన్నించు తెలుగువాడా

మాష్టా: (కన్నీరుమున్నీరుగా కారుస్తూ) రాధా ... చెల్లా యీ! రా. అమ్మా! (రాధను కౌగిట్లోకితీస్తున్నాడు)

రాధ : అన్నయ్యా.

మాష్టా: ఏడవకమ్మా. దుర్మార్గుణ్ని. అనకూడనిమాటలు అన్నాను.

రాధ : అన్నయ్యా!

మాష్టా: రా అమ్మా. కూర్చో.

రాధ :
మాస్టా: } (కూర్చున్నారు)

మాస్టా: ఏం అమ్మా! మీ పెళ్లి గురించి నాతో చెప్పలేదేం?

రాధ : (సిగ్గుపడింది) చెప్పాలని......

మాస్టా: మోహన్, నువ్వు పెళ్లి చేసుకుంటే నాకంటే సంతోషించేవాళ్ళెవరు? రాధా! శివరామయ్యగారు వాళ్ళబ్బాయికి వేరే పెళ్ళి చేయాలని, ఆ ప్రయత్నంలో వున్నాననికూడా నాతో చెప్పారు.

రాధ : మోహన్ నాకు వాగ్దానమిచ్చాడు అన్నయ్యా!

మాస్టా: అతను నిన్ను పవిత్రంగానే ప్రేమించి వుండొచ్చు. కాని తండ్రి కాదన్నప్పుడు అతనేం చేస్తాడమ్మా?

రాధ : అన్నయ్యా !

మాస్టా: పాత అలవాట్లు, ఛాందసపు ఆచారాలు కాలం మారినా ఇంకా సమాజాన్ని పట్టుకుని పీడిస్తున్నాయి. శివరామయ్యగారిని పట్టుకు ప్రాధేయపడ్డా లాభం లేదు. కట్నంగా ఇరవై వేలు అక్కడ పెట్టమంటాడు బడిపంతుల్ని నేనేం చేయగలనమ్మా ?

రాధ : అయితే తండ్రిని వ్యతిరేకించలేడా అన్నయ్యా?

మాస్టా: అనుకున్నంత తేలిగ్గాదమ్మా! నువ్వతన్ని మర్చిపోవడం చాలా మంచిది.

రాధ : అన్నయ్యా! (మాస్టారి ఒళ్లో పడింది.)

మాష్టా: ఏడవకమ్మా! ఎంతో నోము నోస్తే అంత. ధైర్యం తెచ్చుకో.

రాధ : (లేచింది) అంతేనా అన్నయ్యా ?

మాష్టా: అంతే. అంతే.

రాధ : ఈ వూళ్లో ఒక్క క్షణముండలేను. వెళ్ళిపోదాం. ఇంకెక్కడికైనా వెళ్ళిపోదాం అన్నయ్యా.

మాష్టా: ఎక్కడికెళతాం అమ్మా? ప్రసూతి శిశు పోషణాలయం పని ప్రారంభించాం. గ్రామం ఉన్నతికి బాధ్యత నా భుజాలమీద వుండనేవుంది. రోడ్డుకి ప్రజలిచ్చిన డబ్బులో మిగిలింది దానిగొడవ తేలనేలేదు. ఎల్లా రాను ?

రాధ : పోనీ నీస్నేహితులెవరి దగ్గరకైనా నన్ను పంపించేయ్ అన్నయ్యా! ఈ రాత్రే పంపేయ్.

మాష్టా: అలాగే పంపిస్తాను. రేపు ఉదయం పంపిస్తాను. పడుకో అమ్మా.

రాధ: అన్నయ్యా. (మాష్టారును కౌగలించుకుంది)

మాష్టా: ఇటువంటప్పుడే ధైర్యంగా వుండాలి. ఏడవకు!

మోహ: (బయటినుంచి వచ్చాడు.) రాధా.... మాష్టారూ.

మాష్టా: ఎందుకొచ్చావు? ఇక మాయింటికి రావటం మంచిది కాదు.

మోహ: అదేమిటండి మాష్టారూ?

మాష్టా: నిమ్మళ్ళి ఆబ్రతకనియ్యి మోహన్. వెళ్ళు. సుఖంగా పెళ్ళిచేసుకో. రాధా. నువ్వింకా పలకవు వెళ్ళమ్మా!

రాధ: (లోపలికెళ్ళబోయింది)

మోహ: ఆగు రాధా!

రాధ: (ఆగింది)

మాష్టా: (వెళ్ళిపోతారు.)

మోహ: మాష్టారూ! మీరుకూడా మా నాన్నలాంటివా రయ్యారన్నమాట? ఆయన గ్రామపెద్దరికం మీరు కొట్టేస్తారని ఆయనకు దిగులుపట్టుకుంది. కట్నాల రాక్షసి దానికితోడైంది. కన్నకొడుకును దానికి బలిస్తామనుకున్నాడు. కాదంటే ఆస్తిలో పైసదక్కదని అందరితండ్రుల్లాగే అన్నాడు. మాష్టారూ! మీరేచెప్పారు. న్యాయంకోసం, నీతికోసం ప్రాణాన్నైనా ఒడ్డమని, ఆయన తుచ్ఛకోర్కెను నాకాళ్ళతో తన్నిపారేశాను. మనసున్నమగువకే మాంగల్యం కట్టిన. మాష్టారూ! అంగీకరిస్తారా— అంగీకరించండి!

మాష్టా: మోహన్! ఆవేశంలో ఈనాడేదో అంటున్నావు. కలకాలం బ్రతికే బ్రతుకు. కళ్యాణంఅంటే ఒక్కనాటితో పోదు.

మోహ: మీరంతగా చెప్పనక్కర్లేదు మాష్టారూ! మీశిష్యుణ్ణి నేను. రాధా! ఇలారా! (వెళ్ళి చేయిపట్టుకున్నాడు.

దగ్గరకు తీసుకున్నాడు.) నిండుహృదయంతో ఆశీర్వదించండి. సంతోషిస్తాం. లేదా- ఇలాగే అనంత విశ్వంలోకే మా ప్రయాణం.

రాధ: అన్నయ్యా! ఏమిటి ఆలోచిస్తున్నావు?

మాష్టా: మీ ప్రయాణం అనుకున్నంత తేలిగ్గాదు. అంతా రాళ్ళమయం.

మోహ: మా ప్రేమతో రత్నాలమయంగా మారుస్తాం మాష్టారూ! చెప్పండి! మా యిద్దరికీ మీ తావున ఆశ్రయం దొరుకుతుందా?

మాష్టా: (మాట్లాడడు)

మోహ: మాష్టారూ! (నవ్వాడు.) రాధ (ప్రక్కనే నవ్వుతుంది.)

మోహ: రాళ్లో రత్నాలో తేలిపోయాయి. మేం రత్నాలం మాష్టారూ! గర్వంగానే చెప్తున్నాను. ఆదర్శ జీవితం గడిపే వాళ్ళం. ఆశయాలకోసం బతికే వాళ్ళం. మమ్మల్ని చూసి యువలోకం గర్వపడుతుంది. మీరు చూపిన బాటలోనే పయనిస్తున్నాం.

మాష్టా: (ఆనందంతో తన్మయుడౌతాడు.) కలకాలం జీవించండి. రత్నాల్లాగ ప్రకాశించండి.

రాధ :
మోహ: } (ఇద్దరూ మాష్టారికి నమస్కరించారు)

మాష్టా: (లేవదీశాడు) ఎంత ప్రయోజకుడివయ్యావు?

మోహ: మీ శిష్యుడినండీ.

(అందరూ నవ్వుకున్నారు)

మాష్టు: అయితే మీనాన్నగారితో తెగతెంపులైపోయిందన్నమాట ?

మోహ: ఇంత క్రితమే జరిగిందాపని.

మాష్టు: మోహన్! నీలాంటి యువకులే దేశానికి కావాలి! ఆం సరే-పడుకుందాం. ఉదయమే ప్రసూతిశిశుపోషణాలయం పనిచూడాలి!... మోహన్!(లోపలికి చూపిస్తూ) ఆమంచంమీద పడుకో.

మోహ: అలాగేనండి. (లోనికి వెళ్లాడు)

రాధ : (చాపవేసుకొని క్రిందపడుకుంది)

మాష్టు: (మంచంపై పడుకున్నాడు)

(కొన్ని క్షణాలు గడచింది)

విశ్వ : (వీధిలోంచి వచ్చాడు. కళ్లకు నల్లగుడ్డ - ముసుగు వున్నాయి. కైజారు వుంది రాధను చూసి నెమ్మదిగా సమీపించి చెక్కిళ్లు చేత్తో సవరించాడు)

రాధ : (మేల్కొని కెవ్వుమంది)

మాష్టు (దిగ్గున లేచి) ఎవరు ?

విశ్వ : నోరు మెదిపావా - చంపేస్తాను (కైజారు ఎత్తాడు)

రాధ : (లేచి చేయిపట్టుకోబోయింది)

విశ్వ : (రాధను బలంగా గెంటేశాడు)

రాధ : (క్రింద పడిపోయింది)

మోహ: (లోపలనుంచి వచ్చాడు. చేతిలో కర్రవుంది) కైజారు పడేయ్.

విశ్వ : (పారిపోబోయాడు)
మోహ: కదిలావా - చంపేస్తాను. పడేయ్.
విశ్వ : (పడేశాడు)
మోహ: (ముసుగు, కళ్లకున్న గుడ్డలాగేశాడు) ఆc.
మాష్ట: విశ్వపతీ ! ఏమిటీపని ?
మోహ: ఇంత దుర్మార్గానికి తయారయ్యావన్నమాట? ప్రజలకు ద్రోహంచేశావు. మానాన్నకు నాకు పేచీ పెట్టావు. ప్రభుత్వవ్యతిరేక ప్రజాతంత్ర సంఘటన అన్నావు. ప్రజల సమిష్టికృషికి విఘ్నం కలిగించావు. గ్రామంలో తగాదాలు పెంచావు. చీలికలు తెచ్చావు. చీడపురుగులా తయారయ్యావు. చివరకు ఖూనీచేయటానికి తయారయ్యావన్నమాట.
రాధ : అన్నయ్యా ! పోలీసులకు పప్పజెప్పండి.
మాష్ట: వద్దమ్మా ! వెళ్లు విశ్వపతీ ! సాయుధ తిరుగుబాటు మంచిదా ? శాంతియుత మార్గాలు మంచివా ? నీవే ఆలోచించు. నీ ప్రభుత్వ వ్యతిరేక ప్రజాతంత్ర సంఘటనకు చరమాంకంచేయ్ ! దేశం బాగుపడుతుంది. నీవు బాగుపడతావు. అందరం సుఖపడతాం. వెళ్లు.
విశ్వ : హుc. (విసురుగా ఏమిచేయలేక కోపంగా వెళ్లాడు)

తెర

6 వ. రంగము

(శివరామయ్యగారిల్లు. రెండోరంగం మాదిరిగానే వుంటుంది. క్లైంపీసుకూడా వుంటుంది. తెరలేచింది.)

వీర: (వీధిలోంచి పాడుకుంటూవచ్చాడు.)

అలాటిలాటి త్యాగం కాదోయ్ బాబూ
అందరుకలసి ముందుకురండోయ్ బాబు ||అ||

ఊరగ చెఱువుగట్టుమీన
ఊరమ్మడిసొమ్ముతోన
ఆడింగుల సేమానికి
ఆసుపత్తిరి కట్టుతుండె బాబు ||అ||

చెట్టాపట్టాలుబట్టి
అట్టాదినర్సత్తులు
కట్టాలీయాసుపత్తిరి
కొట్టాలి బలేపేరు బాబు ||అ||

అబ్బోమనవూరిలోని
డబ్బు బాగవున్నోళ్ళకి
చెడ్డ రోగమే వచ్చెనో
అడ్డొత్తున్నారు పనికి బాబు ||అ||

కట్టినడుం మనం నేడు
దుట్టిల్ని యెదిరించి
కట్టాలీయాసుపత్తిరి
సుట్టించాలి సొర్గాన్ని బాబు ||అ||

శివ: (చేతిలో హంటర్ వుంది. లోపలనుంచి కోపంగా వచ్చాడు.) ఒరే!

వీర: దొరా!

శివ: వూరేగింపుకు వెళ్ళకుండా ఎక్కడికెళ్ళావు?

వీర: ము... ము. రి- మాంఆడదానికి......

శివ: నోరుముయ్! మాష్టారుతో చచ్చావా? తట్టలు మోశావా చెప్పు! ఊ. (కొరడా విదిలించాడు) నిజం చెప్పు!

వీర: ఆ. ఆ.

శివ: అబద్ధం చెప్పావా జాగ్రత్త!

వీర: దొరా! మా పేటోళ్ళు ఎల్లుతూంటే ......

శివ: నీవెందుకు వెళ్ళావు?

వీర: అదేంజరిగి సచ్చేయవ్వారం కాదూ అన్నాను. ఆళ్లు అదేంజరిగి సచ్చేయవ్వారం కాదూ అని లాక్కెల్లి నారు. నన్ను చావమన్నారా?

శివ: వెధవా! దొంగ వెధవా! పందికొక్కులాతిని తిన్న ఇంటికే ద్రోహం చేస్తావా?

వీర: అమ్మతోడు, ఇంకెళ్ళను దొరా!

శివ: వెళ్ళావా- చంపి పాతేయిస్తాను.

వీర: ఆలాగే దొరా! (లోనికి వెళ్ళబోయాడు)

శివ: పంతులుగారి ఏరి?

మాష్ట: (బయటినుంచివచ్చారు) నమస్కారమండి.

శివ: ఎందుకొచ్చారు?

మాష్టు: ప్రసూతి శిశుపోషణాలయంపని చాలాభాగం పూర్తి చేశామండి.

శివ: ఆవిషయం నాతో చెప్పవలసిన అవసరంలేదు. వీరయ్యా! బయటగొడవ ఏమిటో చూడు.

వీర: చిత్తం దొరా. (బయటకు వెళ్ళాడు.)

మాష్టు: మిమ్మల్ని కల్సుకోవాలని ప్రజలంతా వచ్చారు.

శివ: ఎందుకు?

మాష్టు: ప్రసూతి శిశుపోషణాలయం కట్టడంలో మీసహకారం అడగాలని.

శివ: ఊఁ ఇంకా?

మాష్టు: రోడ్డు ఎక్కౌంట్సు.

శివ: (నవ్వి) ప్రసూతి శిశుపోషణాలయంతో నాకుపనిలేదు. నీ చెల్లెలు మంత్రసాని కాబట్టి నీకుపనివుంది నీ చెల్లెలు ఉద్యోగంకోసం.

మాష్టు: శివరామయ్యగారూ

శివ: కావాలంటే ఈవిషయం నీవు తీసుకొచ్చిన ప్రజలకే చెప్తాను. ఇక ఎక్కౌంట్సు ......

వీర: (బయటినుంచివచ్చాడు.)

శివ: నాకే మీరుబాకీ. ధర్మంగా వెంటనే ఇచ్చేవర్పాటు చేయండి.

మాష్టు: శివరామయ్యగారూ! ఇంత ద్రోహంచేయటం న్యాయంకాదు.

శివ: నోర్ముయ్.

మాష్టః మూస్తాను. డబ్బుమాట?
శివ: అదే నేనూ అడుగుతూంట.
మాష్టః అయితే మీరు ఇవ్వరన్నమాట?
శివ: మీరు వెళ్ళరన్నమాట?
మాష్టః వెళ్ళను. ప్రజలడబ్బు పూర్తిగా ఇచ్చేవరకూ మీయింటిముందే కూర్చుంటాను.
శివ: (నవ్వి) కూర్చోండి. తాటియాకుచప్పుళ్ళకు కుందేళ్ళు బెదరవు.
మాష్టః (మాట్లాడబోయాడు.)
శివ: మాటలు అనవసరం. వెళ్ళండి.
మాష్టః (చిరునవ్వుతో బయటకు వెళ్ళాడు.)
వీర : (బయటకు వెళ్లాడు)
శివ : (హడావిడిగా తిరుగుతున్నాడు)
వీర : (వీధిలోంచి కంగారుగా వచ్చాడు) దొరా! మాష్టరు గారు బైటబైఠాయించినారు.
శివ : ఆఁ బైఠాయించాడా?
వీర : ఎండ సెత్తరేగేత్తూందంఠ ఎండలోనే కూకున్నారండి.
శివ : ఆ మేష్టరుగాడికుట్ర...... పేరు కొట్టేయాలనే తాపత్రయం. ఒరే వీరయ్యా! మనకంటూ మాష్టరుకి పేరెక్కువ వచ్చేసింది కదరా?
వీర : వచ్చేసింది దొరా!
శివ : నాఇంటిముందు సత్యాగ్రహం కూడా చేస్తాడా! అయినా యీ మాష్టరికి బుద్ధుండక్కర్లేదూ!

వీర : ఆఁఅదేమన్నా జరిగినచ్చే యవ్వారమా ఏమన్నానా?
శివ : ఏడ్చావులే - వెళ్లు! అల్లుడిగార్ని చూడు.
వీర : ఇంకెక్కడి అల్లుడుగారండీ?
శివ : ఏం జరిగిందిరా?
వీర : తెల్లారుజామున లేచిపెట్టి, బేడాసర్దుకుని అమ్మగారితో చెప్పి పట్నమెల్లిపోయినారండి.
శివ : ఏమిటి - అల్లుడుగారు మాంతు చెప్పకుండా వెళ్ళారా? మా అమ్మాయికి చెప్పరా?
వీర : చెప్పినట్టున్నారండి.
శివ : వెళ్ళు, కనుక్కో, అల్లుడుగారికేదో కోపమొచ్చి వుంటుంది. అల్లాచూస్తావేంరా? వెళ్లు. - లోపలకు వెళ్లు.
వీర : చిత్తం దొరా! (లోపలకు వెళ్లాడు)
శివ : (అటూ ఇటూ తిర్గుతున్నాడు చుట్టకాల్చుతున్నాడు)
వీర : (లోపలనుంచి వచ్చాడు) అమ్మాయిగారు......
శివ : ఏమిట్రా?
వీర : నులకమంచం తీసి గదిలో వేసొచ్చినానండి.
శివ : నులకమంచం, అమ్మాయిగారు...ఓ-నెలలునిండాయి కదూ? వెళ్లు, ఎరకలదాన్ని పిల్చుకురా!
వీర : అదిప్పుడే వచ్చేసిందండీ.

(బయట) బోలో స్వతంత్రభారత్ కీ జై
పునర్నిర్మాణానికి పూనుకోవాలి.
ప్రజలడబ్బుకు లెక్కలు చెప్పాలి.

శివ : లెక్కలు చెప్పాలి...ఒరే వీరయ్యా! వెళ్లి వాళ్లందరితో చెప్పు. లోపల అమ్మాయి ప్రసవవేదన పడుతోంది. బయట ఆగొడవ ఏమిటి? వెళ్ళమను. లేకపోతే న్యూసెన్సు కేసు పెడ్తాను. ఆఁ పెట్టేస్తాను.

(బయట నినాదాలు కొనసాగుతున్నాయి)

వీర : ఆఁ ఇదేమన్నా జర్గిసచ్చే యవ్వారమా–ఏమన్నానా? బయటకి వెళ్లాడు)

శివ : అబ్బబ్బ! కాకిమూక. వున్నవాణ్ని చూస్తే ఓర్వలేరు.
(రైలింజనులా పొగచుట్టలొంచి వస్తోంది.)

పంతు: (హడావిడిగా బయటనుంచి వచ్చాడు.) ఏమిటండీ యీ సత్యాగ్రహం? పోలీసులను పిలిపించండి. తుపాకులుపెట్టి కాకుల్లా కాల్చిపారేస్తారు.

శివ : ఆఁ...సాయంత్రంవరకూ వుంటారు. ఎండ ఘుర్రుమంటుంది. వాళ్ళేలేచి చక్కాపోతారు.

పంతు: తథాస్తు. ఆలాగే కానివ్వండి అనేవాణ్ణే. కాని మనం ప్రసూతిశిశుపోషణాలయం పెట్టలేదన్నామా— మనపార్టీవాళ్ళని అందులో కలవకుండా చేశామా? కాని, ఏం లాభం?

శివ : ఏం జరిగిందండి?

పంతు: ఆకాశాన్నంటేలా గోడలు లేవగొట్టి పడేశారు. మాల, మండి, చతుర్విధకులాలు, మాష్టారు, మీ అబ్బాయి, మీ కోడలు......

శివ : మా కోడలేమిటి?

పంతు: మీ అబ్బాయి రాధమ్మను రిజిస్టరీమేరేజీ చేసుకున్నాడట. ఊరందరూ చెప్పుకుంటున్నారు.

శివ : అల్లాగా ?

పంతు: చెట్టాపట్టాలు పట్టుకుని తట్టలు మోస్తున్నారు. పాటలు పాడేస్తున్నారు. ప్రసూతిశిశుపోషణాలయం ఎంత అందంగా కట్టేస్తున్నారండి ?

శివ : మనం కాదన్నా జరిగిపోతూందా ?

పంతు: మన ప్రమేయం లేకుండానే కొనసాగిపోతోంది.

శివ : అయితే పేరంతా వాళ్ళే కొట్టేస్తున్నారా ? (దిగాలుగా అంటాడు)

వీర : (వస్తూ) అదేం జరిగిసచ్చే యవ్వారం కాదండీ.

పంతు: శకునపక్షివిరా తండ్రీ.

వీర : అదేనండి. ఆళ్ల నెల్లమున్నానండి. ఏదో సత్యాగ్రహంట. నాబొందట. ఆళ్లుకూకుంటే నేనేంచేయను ?

(లోపలనుంచి) :వీరయ్యా !

వీర : అమ్మగారు పిలుస్తున్నారు. (లోపలకు వెడతాడు)

శివ : పంతులుగారూ ! అమ్మాయికి ప్రసవఘడియలు దగ్గరపడ్డాయి. ఫైంలీసు బాగానే తిరుగుతోంది.

పంతు: శుభం.

శివ : మనం ఈశుభాన్ని చూసి సంతోషించకుండా బయట యీగొడవ ఏమిటండీ. సత్యాగ్రహంట - సత్యాగ్రహం.

పంతు: వాడి గ్రూపుబలం పెంచుకోవాలని చూస్తూ రాడు తున్న నాటకం పైగా వాడిచెల్లెలికి మంత్రసాని ఉద్యోగం......

వీర : (లోపట్నుంచి గబగబా వచ్చాడు) అమ్మాయిగారు యమబాధ పడిపోతున్నారండి.

శివ : ఏమిటండీ ఇప్పుడుదారి ?

పంతు: అధైర్యపడకండి. కాస్తజలం తెప్పించండి? మంత్రిస్తా.

శివ : వీరయ్యా! అందుకో.

వీర : ఆఁ ఇదేమన్నా జరిగిసచ్చే......

పంతు: శకునపక్షివిరా తండ్రి! అప్రాచ్యుడు వాడు ముట్టు కుంటే జయంకాదండీ. మీరందుకోండి.

శివ : (లోపలకెళ్లాడు.)

వీర : పంతులయ్యా! ఈ మంత్రాలు, తంత్రాలు ఏమన్నా జరిగి సచ్చేయవ్వారమేనా అని ?

పంతు: శకునపక్షివిరా తండ్రీ.

వీర : ఏమయ్యోయ్. పంతులయ్యోయ్! పక్షిగిక్షి అన్నా వంటే పళ్లురిప్పేత్తాను. మాట్టాడుగారిలాంటి మంచో డనుకుంటున్నా వేంటి ?

పంతు: ఏమిటి కుంతా పేలేవ్? పళ్లు పీకిస్తాను.

వీర : ఆఁ అక్కడికాగవయ్యా! విశ్వేపంలాంటివాడ్ని సంపే యమన్నావు. మత్తుగా తాగి తొంగున్నాను.

పంతు: ఒరే – ఒరేయ్.

వీర : అల్లుడుగారు వువచ్చినారు. నావల్లకాదన్నాను. ఆయ నగోశే సంపాలని ఎల్లినారు. పట్టుబడిపోయినారు. ఈ వూరినుంచి మకాం పీకేసినారు.

పంతు: ఒరే. నీకు పుణ్యముంటుందిరా.

వీర: అద్దదీ. అలాదారికిరా పంతులయ్యా.

శివ: (వచ్చాడులోపలనుంచి, చేతిలో నీళ్ళరాగిపాత్రవుంది.)

పంతు: (రాగిపాత్రనందుకున్నాడు. కొద్దిగా నీళ్ళు కింద జల్లాడు. జైరాయించి కూర్చున్నాడు. రాగిపాత్రి క్రిందపెట్టాడు. కొద్దిక్షణాలు మంత్రాలు నోట్లోజపించాడు) ఆఁ యీపవిత్రమంత్రోదకం పట్టించండి. సుఖప్రసవమౌతుంది.

వీర: ఇది......

పంతు: ఒరేయ్.

వీర: నన్నట్టుకెల్ల మంటావా అని నేనంటున్నాను.

పంతు: శివరామయ్యగారూ, అమ్మగార్కి మీరేఅందివ్వండి.

శివ: (మంత్రోదకం తీసుకునిలోపలకెళ్ళాడు.)

వీర: పంతులయ్యా.

పంతు: ఏమిట్రా అప్రాచ్యుడా.

వీర: ఆఁ మీాకవుళ్ళు కడపాలు ......

పంతు: ఒరేయ్, నన్ను మహాలోకువకట్టావ్. శివరామయ్య గారితో మనవిచేసి నీఅంతు తేలుస్తాను.

వీర: ఆఁ ఇదేమన్నా జర్గిసచ్చేయవ్వారమా- ఏమన్నానా?

శివ: (లోపల్నుంచి వచ్చాడు) పంతులుగారూ. ఏం ప్రయోజనం కన్పించటంలేదు.

పంతు: (ముక్కులుగాలిచూస్తాడు) ఆఁ. గ్రహపీడ ఆవరించింది. మంత్రోచ్ఛారణచేయాలి. ముగ్గు, నీళ్ళు, కుంకుమ, నిమ్మకాయలు తెప్పించండి.

శివ: చూస్తావేంరా మొద్దూ. తీస్కురా. (క్రొంపీసువంక చూస్తాడు)

వీర: ఆఁ ఇది......

పంతు: శకునపక్షివిరా తండ్రీ.

వీర: (లోనికి వెళ్ళాడు)

పంతు: ఈవేళ అష్టమి. ఈఘడియలున్నాయి చూశారూ? ఆఁ ఆఁ (ఏవోలెక్కలుగట్టి) గణితప్రకారం చాలా పీడాకరంగానే పరిణమించేలావుంది.

శివ: పంతులుగారూ.

పంతు: భయపడకండి. నిష్ఠాగరిష్ఠుణ్ని. నేనుండగా గ్రహబాధ ... హాఁ పీల్లేదు ... వీరయ్యా. త్వరగా తీస్కురా.

వీర: (తీస్కువచ్చాడు.) ఆ ఇది ......

పంతు: (ఎర్రబడిచూస్తాడు.)

వీర: నామీాద ఎర్రబడిచూస్తావేంటయ్యా పంతులయ్యా? ఆగ్రహం అన్నావే దానిమీాద ఎర్రబడిచూడు.

పంతు: ఉఁ ఇల్లాతే. (నీళ్ళుచల్లి ముగ్గుపెట్టి నిమ్మకాయలు పేర్చి కుంకుంతోపూజచేస్తూ) భైరవ. మహాకాళీ.

ఓం- (హడావిడి చేస్తున్నాడు.) శివరామయ్యగారూ. రానివ్వండి. ముగ్గులోనికి రానివ్వండి. నూటపదహార్లు రానివ్వండి.

శివ : నూటపదహార్లే ?

పంతు: చాల పెద్దగ్రహం...ఓం...రానివ్వండి.

వీర : ఆఁ ఇదేమన్నా జరిగిసచ్చే యవ్వారమా—ఏమన్నానా? రాదమ్మగోర్ని పిలుత్తా నుండండి.

పంతు: గ్రహబాధకు మంత్రసానేం చేస్తుందోయ్?

వీర : ఏదో పరీక్షలు ప్యాసయ్యారు.

పంతు: పరీక్షలు పనిచేస్తాయా? మంత్రోచ్ఛరణే గ్రహ నివృత్తి.

వీర : వూర్కోవయ్యా పంతులయ్యా. (బయటకు వెళ్ళిపోయాడు)

శివ : వీరయ్యా!

వీర : దొరా.

శివ : వళ్లుదగ్గరపెట్టుకు ప్రవర్తించు.

వీర : చిత్తం దొరా.

శివ : పంతులుగారూ కానివ్వండి. ఇస్తాను.

పంతు: ఆనవాయితీ తప్పించకండి! యీ గ్రహానికి నూటపదహార్లు ముగ్గులోకిరావాల్సిందే.

వీర : మంత్రాలు చదువుతావా పంతులయ్యా లేకపోతే ప్రాణం తీయమన్నావా? (కొడపట్టుకున్నాడు)

శివ : ఒరేయ్ ! తప్పు. కానివ్వండి ! (జేబులోంచి తీసి నోట్లు లెక్కపెట్టి ఇచ్చాడు)

పంతు: (నోట్లు తీసుకున్నాడు. మంత్రోచ్ఛరణ జోరైంది)

వీర : (బయటికెళ్లిపోయాడు)

పంతు: యీ కుంకుమ అన్నిగుమ్మాలకీ బొట్లు పెట్టండి.

శివ : (కుంకుమ తీసుకు లోపలికెళ్లాడు)

పంతు: ఓం భైరవీ ! (డబ్బు మొలలో పెట్టాడు)

(క్షణాం నిశ్శబ్దం)

శివ : (తొందరగా లోపల్నుంచి వచ్చాడు) పంతులుగారూ! ప్రయోజనం కనపడటం లేదండి.

(లోపలనుండి పరిసవశేదన వినిపిస్తుంది. శివరామయ్య చేతిలో కైంకీసుకుంది. పంతులు, శివరామయ్య ఆశ్చర్యంగాకలగదొక్కు కుంటున్నారు)

వీర : (బయటనుంచి వచ్చి లోనికెళ్లుతూ) త్వరగారండమ్మా!

మోహ: }
రాధ : } వీధిలోంచి వచ్చారు

పంతు: }
శివ : } (నివ్వెరపోయారు)

రాధ : (లోనికి వెళ్లింది)

వీర : (లోపలనుంచివచ్చి) చిన్నదొరా ! పడిసిళ్లు చూడాలంట. మీరుకూడా రండి. (లోనికెళ్లాడు)

మోహ: (కూడా వెళ్లాడు)

శివ : (ఆందోళనగా వున్నాడు)

పంతు: చూశారూ వీళ్ళధైర్యం.

శివ : (గడియారము చూస్తున్నాడు)

పంతు: విశ్వపతి బాబుమీద లేనిపోనివి కల్పించి, ఖూనీ చేయాలని వాళ్ళయింటికి వెళ్లారని...

రాధ : (లోపలనుండివచ్చి) సుఖంగా ప్రసవించింది.

వీర :
మోహ: } (లోపలనుంచి వచ్చారు)

రాధ : వీరయ్యా! ఇక్కడ నాపనైపోయింది. అమ్మాయిని హాస్పటల్‌లో చేర్పిస్తే మంచిది. మీ అయ్యగారితో చెప్పి వస్తాను. (వెళ్లబోయింది.)

శివ : (దగ్గరకు వెళ్లి రెండు చేతులూ పట్టుకొని) కోడలుపిల్లా.

రాధ : మామయ్యా!

శివ : నిన్ను అనకూడనిమాటలన్నాను.

(బయట నినాదాలు జోరుగా సాగుచున్నాయి)

వీర : దొరా! చిన్నమాట ఇనుకోండి. అల్లుడు గారు పంతులుగారు, మాష్టరుగారిమీద, రాధమ్మగారి మీద లేనిపోనివి చెప్పారు. నాకు త్రాగుడు పోయించి చంపమని అంపారు. తాగితొంగుంటే అల్లుడుగారు కైజారు పుచ్చుకుని ఎల్లారు. పట్టుబడిపోయారు. పారిపోయారు.

శివ : మాష్టార్ని పిలు వీరయ్యా!

వీర : అలాగే దొరా! (బయటకు వెళ్లాడు)

శివ : నేను చాలామాటలన్నాను. సిగ్గుపడుతున్నాను.

పంతు : (కొయ్యబారిపోయాడు)

మాష్టా:
వీర : } (బయటనుంచి వచ్చారు)

శివ : మీపట్ల చెడ్డగా ప్రవర్తించాను. ప్రజలడబ్బు దుర్విని యోగ పరచాను. పేరుకోసం, ప్రతిష్ఠకోసం పెనుగు లాడి ఆదుర్దాలో మిమ్ములను తూలనాడాను, నా కోడలుపిల్లకోసం ప్రసూతి శిశుపోషణాలయం కడు తున్నారన్నాను. నాకూతురుకే ఆ ప్రసూతిఆలయం అవసరం ఈవేళవచ్చింది. పంతులుగారి మంత్రాలు, తంత్రాలు పనికిరాలేదు. స్వార్థపరులంతా నావెనుక చేరారు. సమయానికి ఎవరిస్వార్థం వారు చూపించు కున్నారు. మీచెల్లెలే సమయానికి రాకపోతే...

శాధ : ఇంటికోడలు రాక ఎక్కడికెళుతుంది మామయ్యా!

పంతు: నన్ను క్షమించండి మాష్టరుగారూ! (చేతులు పట్టు కున్నాడు)

మాష్టా: ఒకర్నిఒకరు క్షమించనక్కర్లేదు. మీహృదయాలు మీరే పునీతం చేసుకోండి!

శివ : మాష్టారూ! మాఅబ్బాయికి పెళ్లిఏర్పాట్లు మీరే చేయాలన్నాను. అప్పుడు ఇరవైవేలుతెచ్చే పెళ్లి

కూతురు. కాని ఇప్పుడు పెళ్లికూతురవుతోంది
ఎవరో తెల్సా? నాకోడలుపిల్ల. వెంటనే పెళ్లిముహూ
ర్తం పెట్టించండి. ఇక నేను కృష్ణారామా అంటూ
కూర్చుంటాను.

వీర : ఆఁ అదేమన్నా జరిగిచచ్చే వ్యవహారమా ఏమన్నానా?
(అందరూ నవ్వారు)

మాష్టా: నిజం మాట్లాడేవు వీరయ్యా! శివరామయ్యగారూ!
ప్రసూతి శిశుపోషణాలయం సగంలోనే ఆగిపోయింది
మీరు కలుగజేసుకొని అందరినీ యీ కృషిలో పా
ల్గొనే చేయాలి!

శివ : మనిద్దరం కలుద్దాం. ఊరూ-నాడూ ఏకం చేద్దాం.

వీర : రాళ్ళల్లో రత్నాలకోటలు కట్టాలి! రాళ్లు రత్నా
లుగా మారిపోవాలి!

మాష్టా: పదండి! ఇదే శుభసమయం. అందరం కష్టించి మన
దేశాన్ని బాగుచేసుకుందాం. సుఖశాంతులతో దే
శాన్ని ప్రకాశింపజేద్దాం.

శివ : అల్లాగే! ఏదమ్మా కోడలుపిల్లా! ఆవేళ మీటింగులో
పాడావే- ఆపాట.

రాధ : మీ అబ్బాయిని పాడమనండి.

శివ : అల్లాచూస్తావే. రా పాడు.

సంతు: తథాస్తు. అల్లాగే కానివ్వండి.

మోహ:(పాట):ఆంధ్రవీరులమ్ జై ఆంధ్రవీరులమ్
ఐశ్వర్యము సౌఖ్యము తీర్చిదిద్దె ప్రఖ్యాతులమ్
విఖ్యాతిగాంచిన వీరులమ్ ఆంధ్రావీరులమ్।
ధరజలవాయువు ఖగోళ తేజమ్
అనంతసంపద అపూర్వ సౌఖ్యమ్.
అంకరుదండిగ పొంకగ భాగ్యమ్
సమతాధర్మమ్ సమకూరుస్తామ్ ॥ఆంధ్ర॥
కష్టజీవికి ముష్టివానికి
సమిష్టిసుఖములు కలిగిస్తామ్.
బక్కరైతుకు హక్కులు తెస్తామ్.
చక్కనిపాలన సాగిస్తామ్ ॥ఆంధ్ర॥
తరతరాలగా యుగయుగాలగా
సర్వసౌఖ్యములు సృష్టిస్తామ్ ॥ఆంధ్ర॥

(తెర)

బాబ్బు ప్రెస్ : రాజమండ్రి

[illegible]

[illegible] .... నాటిక

[illegible] .... నాటకం

[illegible]

తప్పెవరిది .... నాటకం

పాప-పుణ్యం .... నాటిక

రంగమ్మగారి రాణీనం ..

G. H. శాస్త్రిగారి

అల్లరి పిల్లలు .... బాలల నాటిక

ప్రసన్న ప్రచురణలు

పాలకొల్లు (W. G.)